మా కలం - సామాన్యుడి బలం
# స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక
www.swarnasagaram.in

మా కలం - సామాన్యుడి బలం
స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక

Dr. DAMA VIJAYKUMAR B.A., LLB
EDITOR
SWARNA SAGARAM TELUGU DAILY
AP State General Secretary
MALAMAHANADU
AP State Joint Secretary
National Consumer Right Commission
Founder & Chairman
Swarna Sagaram Foundation
9440352036
9666038944
vkdvijay09@gmail.com

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 116 | పేజీలు : 8 | ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్ | శనివారం 26 ఏప్రిల్ 2025 | వెల : 2-00



# చుక్క నీరు పోనివ్వం

- ఉగ్రవాదానికి ఊతమిస్తున్న పాకిస్థాన్‌కు భారత్ నుంచి
- ఒక్క చుక్క నీరు కూడా వెళ్లకుండా చూసే పూచీ మాది
- ఆ దిశగా తీసుకోవాల్సిన చర్యలపై కసరత్తు చేస్తున్నాం
- హెూం మంత్రి అమిత్ షా నేతృత్వంలో భేటీ
- అనంతరం కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ వెల్లడి
- జమ్మూకశ్మీర్‌లో నివసించే స్థానికేతరులు, రైల్వే ఆస్తులు,
- కశ్మీరీ పండిట్లే లక్ష్యంగా దాడులకు.. 'ఉగ్ర' ప్రణాళికలు?
- భద్రతా దళాలు అప్రమత్తం.. సిబ్బంది సెలవులు రద్దు
- వెంటనే విధుల్లో చేరాలని ఆదేశాలు
- శ్రీనగర్‌కు ఆర్మీ చీఫ్.. అక్కడ భద్రత పరిస్థితిపై సమీక్ష
- సరిహద్దుల్లో రాఫెల్స్ గర్జన.. ఐఏఎఫ్ యుద్ధ విన్యాసాలు
- బందిపొరాలో ఎన్‌కౌంటర్.. లష్కరేకమాండర్ హతం
- పహల్గాం ఉగ్రవాదుల ఇళ్లలో పేలుళ్లు
- భద్రతా దళాలే లక్ష్యంగా పేలుడు పదార్థాల నిల్వ?

**స్వర్ణసాగరం న్యూఢిల్లీ**

సింధు జలాలను మళ్లించే యత్నాలను యుద్ధచర్యగా భావిస్తామంటూ పాక్ చేసిన వ్యాఖ్యలపై భారత్ తీవ్రస్థాయిలో స్పందించింది! ఉగ్రవాదానికి ఊతమిస్తున్న దాయాది దేశానికి మన గడ్డ మీద నుంచి ఒక్క చుక్క నీరు కూడా వెళ్లకుండా చూసే పూచీ తమదని కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ తేల్చిచెప్పారు. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేస్తున్నట్టు భారత్ ప్రకటించిన సంగతి తెలిసిందే. దీనిపై భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళికకు కేంద్ర హెూం మంత్రి అమిత్ షా నేతృత్వంలో శుక్రవారం ఉన్నతస్థాయి సమావేశం జరిగింది. ఈ భేటీకి కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్, వివిధ మంత్రిత్వ శాఖలకు చెందిన పలువురు సీనియర్ అధికారులు హాజరయ్యారు. ఇప్పటికే ఆ ప్రాంతంలో ఉన్న నదులపై నిర్మించిన ఆనకట్టల స్టోరేజీ సామర్థ్యాన్ని, ఆపరేషనల్ సామర్థ్యాన్ని పెంచాలని అందులో నిర్ణయించారు. ఈ భేటీ అనంతరం పీటీఐ వార్తా సంస్థతో మాట్లాడిన సీఆర్ పాటిల్.. ప్రధాని నరేంద్రమోదీ తమకు ఈ దిశగా పలు సూచనలు చేశారని, వాటిపై సమావేశంలో చర్చించామని, వాటిని సమర్థంగా అమలు చేసేం దుకు అమిత్ షా పలు సూచనలు చేశారని తెలిపారు. "నీటి నిలిపివేతకు సంబంధించి వ్యూహాన్ని ఈ భేటీలో సిద్ధం చేశాం. అందులో భాగంగా మూడు ప్రత్యామ్నాయాలపై చర్చించాం. సింధు జలాల నుంచి ఒక్క చుక్క నీరు కూడా పోకుండా తీసుకోవాల్సిన స్వల్పకాలిక, మధ్యకాలిక, దీర్ఘకాలిక చర్యలపై ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. త్వరలోనే ఆయా నదుల్లో పూడికతీత పనులు పూర్తిచేసి, నీటిని మళ్లిస్తాం" అని ఆయన వివరించారు. అనంతరం.. "సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేస్తూ మోదీ ప్రభుత్వం తీసు కున్న చరిత్రాత్మక నిర్ణయం న్యాయబద్ధమైనది. అది దేశ ప్రయోజనాల కోసం తీసుకున్న నిర్ణయం. సింధు జలాల్లో ఒక్క చుక్క నీరు కూడా పాకిస్థాన్‌కు వెళ్లకుండా మేం చూస్తాం" అని ఆయన 'ఎక్స్'లో కూడా పోస్ట్ చేశారు. పర్యాటకులపై దాడి నేపథ్యంలో అత్యంత కఠినమైన నిర్ణయాలు తీసుకోవడం ద్వారా.. ఉగ్రవాదాన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ సహించబోమన్న బలమైన సందేశాన్ని భారతదేశం పాక్‌కు పంపిందని ఆయన పేర్కొన్నారు. మరోవైపు.. తాజా పరిణామాల నేపథ్యంలో సింధు జలాల వినియోగం నిమిత్తం చేపట్టిన వివాదాస్పద కాల్వల ప్రాజెక్టును పాక్ ఉపసంహరించుకుంది.

**మరిన్ని దాడులు?**

కశ్మీర్‌లోని స్థానికేతరులు, రైల్వే ఆస్తులు, పండిట్లే లక్ష్యంగా దాడులకు ఉగ్రవాదులు క్రియాశీలంగా ప్రణాళికలు రచిస్తున్నారంటూ నిఘా వర్గాలు అందించిన సమాచారంతో భద్రతా దళాలు అప్రమత్తమయ్యాయి. కశ్మీర్ లోయలో పనిచేస్తున్న రైల్వే సిబ్బందిలో చాలామంది స్థానికేతరులే. చాలా మంది రైల్వే భద్రతా సిబ్బంది తరచుగా తమ బ్యారక్‌ల నుంచి బయటకు వచ్చి స్థానిక మార్కెట్లకు వెళ్తుంటారు. నిఘా వర్గాల హెచ్చరికల నేపథ్యంలో.. బ్యారక్‌ల నుంచి బయటకు వెళ్లినవారిపై దాడులు జరిగే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది కాబట్టి, అలా వెళ్లొద్దంటూ అధికారులు వారిని ఆదేశించారు. ఉగ్రవాదులే కాక.. పాక్ గూఢచార సంస్థ ఐఎస్ఐ కూడా శ్రీనగర్, గాందర్‌బల్ జిల్లాల్లో కశ్మీరీ పండిట్లు, పోలీసులే లక్ష్యంగా దాడులకు ప్రణాళికలు రచిస్తున్నట్టు హెచ్చరికలు జారీ అయ్యాయి. మరోవైపు.. పహల్గాం దాడి నేపథ్యంలో భారత సైన్యం ఉగ్రవాదులపై వేటను ముమ్మరం చేసింది. పారామిలటరీ బలగాలకు సెలవులు రద్దు చేసింది. సెలవుపై ఉన్న జవాన్లు వెంటనే తిరిగి వచ్చి విధుల్లో చేరాలని ఆదేశాలు జారీ చేసింది. - మిగతా3లో



### ఉగ్రదాడులను నియంత్రించడంలో
# మోదీ ప్రభుత్వం విఫలం


- అన్నివర్గాల వారికి సమాన న్యాయం చేయాలనేది కాంగ్రెస్ సిద్ధాంతని
- బీజేపీ సొంత రాజ్యాంగం అమలు చేస్తూ ప్రజలను మోసం చేస్తుందని
- 50 శాతం రిజర్వేషన్ ఎత్తి వేసి.. అవసరమైన మేరకు అమలు చేయాలి
- ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**స్వర్ణసాగరం అమరావతి**

భారత రాజ్యాంగ సంరక్షణ కోసం తమ పార్టీ నేతలు ఉద్యమిస్తున్నామని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ఏప్రిల్ 9వ తేదీన అహ్మదాబాద్‌లో కాంగ్రెస్ న్యాయపథ్‌పై నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఏపీలో ఈ న్యాయపథ్ ద్వారా వాస్తవాలను ప్రజలకు వివరిస్తామని అన్నారు. బీజేపీ సొంత రాజ్యాంగం అమలు చేస్తూ ప్రజలను మోసం చేస్తుందని ఆరోపించారు. ఏపీసీసీ ఎగ్జిక్యూటివ్ - మిగతా3లో

### 2న పనుల పునరుద్ధరణ
# ప్రారంభానికి రండి

- ప్రధాని మోదీకి చంద్రబాబు ఆహ్వానం
- అంగీకరించిన మోదీ.. ఢిల్లీలో గంట చర్చలు
- ప్రపంచ స్థాయి రాజధానికి ప్రధాని సూచనలు
- పచ్చదనానికి అధిక ప్రాధాన్యమివ్వండి
- మియావకీ పద్ధతులు అమలు చేయండి: మోదీ
- కేంద్ర సాయానికి బాబు కృతజ్ఞతలు
- ఎన్టీపీసీ గ్రీన్, ఆర్సెలర్, బీపీసీఎల్ ప్రాజెక్టులు
- మంజూరు చేసినందుకు ధన్యవాదాలు
- ఉగ్ర పోరులో అండగా ఉంటామని హామీ



**స్వర్ణసాగరం న్యూఢిల్లీ**

'అద్భుతమైన భవిష్యత్ దిశగా రాష్ట్రం జరిపే ప్రయాణంలో అమరావతి చరిత్రాత్మక మైలురాయి అవుతుంది. ఈ ప్రత్యేక ఘట్టాన్ని ప్రారంభించేందుకు, రాష్ట్రాభివృద్ధిలో కొత్త అధ్యాయాన్ని లిఖించడానికి అమరావతికి రావాలని ప్రధాని మోదీని ఆహ్వానించాను. ఆయన అంగీకరించారు' అని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ప్రపంచ స్థాయి రాజధాని నిర్మాణానికి ఆయన పలు సూచనలు కూడా చేశారని వెల్లడించారు. చంద్రబాబు శుక్రవారం ఢిల్లీలో ప్రధానితో సమావేశమయ్యారు. రాజధాని అమరావతి పునర్నిర్మాణ పనుల ప్రారంభానికి రావాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఇద్దరూ దాదాపు గంటసేపు చర్చలు జరిపారు. రాజధాని నగర నిర్మాణం చేపడుతున్న తీరును, వివిధ అభివృద్ధి కార్యక్రమాలను చంద్రబాబు ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. పోలవరం ప్రాజెక్టు పురోగతిని, - మిగతా3లో



### పాక్ పౌరులను తక్షణమే
# వెనక్కి పంపించండి

- అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు అమిత్ షా ఫోన్
- వీళ్లను రెండు రోజుల్లో వెళ్లిపోవాలని పోలీసులు సూచించినట్లు సమాచారం.
- పాక్ పౌరులకు సంబంధించిన వివరాల పోలీసులు ఆరా

### పిఠాపురంలో 100 పడకల
# ఆసుపత్రికి శంకుస్థాపన

- వ్యవసాయ యంత్ర పరికరాలు, మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ
- బిజీబిజీగా గడిపిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



**స్వర్ణసాగరం పిఠాపురం**

పిఠాపురంలో 100 పడకల ప్రాంతీయ ఆసుపత్రి భవనానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శంకుస్థాపన చేశారు. శుక్రవారం మధ్యాహ్నం 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. రూ.34 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న ఈ ఆసుపత్రిలో రెండు కొత్త బ్లాకులు, ఓపీ వార్డు, మార్చురీ వార్డు, డయాలసిస్, బ్లడ్ బ్యాంక్, అధునాతన మెషీన్లు అందుబాటులోకి రానున్నాయి. ఆసుపత్రి నిర్మాణం ద్వారా పిఠాపురం నియోజకవర్గంలోని 3 లక్షల మంది ప్రజలతోపాటు ఆరు పరిసర మండలాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించనున్నట్టు ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. - మిగతా3లో



### ఇరు దేశాలు
# సంయమనం పాటించాలి

- భారత్, పాకిస్థాన్‌లకు ఐక్యరాజ్యసమితి సూచన
- ఉగ్రదాడిని ఐరాస తీవ్రంగా ఖండిస్తోంది
- 'జమ్ముకశ్మీర్‌లో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని ఐరాస తీవ్రంగా ఖండిస్తోంది
- ఇరుదేశాల మధ్య ఏదైనా సమస్య ఉంటే శాంతియుత చర్చలతో వాటిని పరిష్కరించుకుంటారని ఆశిస్తున్నాం

మీ కలం - సామాన్యుడి బలం RNI No : APTEL/2020/1906
స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# యుద్ధం వస్తే..
# ఎవరి బలం ఎంత.. సైన్యం ఎంత

**న్యూఢిల్లీ :** భారత్ పాక్ మధ్య ఇప్పుడు పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి నెలకొంది. ఇప్పటికే రెండు దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొనగా.. తాజాగా పహల్గామ్ ఉగ్రదాడతో అవి తారస్థాయికి చేరుకున్నాయి. ఇప్పటికే పాకిస్తాన్‌పై అనేక ఆంక్షలు విధించిన భారత్.. కేబినెట్ కమిటీ ఆన్ సెక్యూరిటీ సమావేశమై 5 కీలక నిర్ణయాలు తీసుకుంది. అందులో సింధూ జలాల పంపిణీ ఆపడం, పాక్ వాసులకు వీసాల రద్దు, అట్టారీ సరిహద్దు మూసివేత, భారత్‌లోని పాక్ అధికారుల తొలగింపు, ఇస్లామాబాద్‌లోని భారత అధికారులను వెనక్కి రప్పించడం వంటి కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ నిర్ణయాలకు ప్రతీకారంగా భారత్‌పై పాక్ కూడా అలాంటి నిర్ణయాలే తీసుకుంది. సిమ్లా ఒప్పందం రద్దు, భారత్‌తో వాణిజ్య సంబంధాలు తెంచుకోవడం, పాక్ ఎయిర్‌స్పేస్‌ను భారత్ ఉపయోగించుకోకుండా అడ్డుకోవడం, భారతీయులకు సార్క్ వీసాలు రద్దు, ఇస్లామాబాద్‌లోని భారత దౌత్య అధికారుల తగ్గింపు సహా పలు నిర్ణయాలు తీసుకుంది. ఈ క్రమంలోనే రెండు దేశాల మధ్య యుద్ధవాతావరణం నెలకొంది. భారత్‌తో పోల్చుకుంటే పాకిస్తాన్ జనాభా పరంగా, సైనిక పరంగా, ఆయుధాల పరంగా, ఆర్థిక పరంగా, రాజకీయ పరంగా, అంతర్జాతీయ సహకారం పరంగా అన్ని రంగాల్లో వెనకబడే ఉంది. ఇప్పటికే అడుక్కుతినే స్థాయిలో ఉన్న పాకిస్తాన్.. భారత్‌తో యుద్ధం వస్తే ఇంకా పాతాళానికి పడిపోతుందనే విషయం తెలిసినా.. ఆ దేశం కవ్వింపు చర్యలకు దిగుతూనే ఉంది. విదేశీ మారక నిల్వలు పూర్తిగా అడుగంటిపోయి.. రోజు గడవాలంటే విదేశాలు, విదేశీ సంస్థలు, అంతర్జాతీయ సంస్థల వద్ద చేతులు చాచి అడుక్కుంటోంది. పాక్ ఆర్థిక వ్యవస్థ తీవ్ర పతనావస్థలో ఉంది. మరోవైపు.. అంతర్గతంగా పాక్‌లో అనేక రాజకీయ, వేర్పాటువాద సవాళ్లు ఉన్నాయి. ప్రభుత్వం, సైన్యం మధ్య కూడా సఖ్యత లేదు. ఒకవైపు ప్రత్యేక దేశం కోసం ఎప్పటినుంచో డిమాండ్ చేస్తున్న బలూచిస్తాన్.. ఇటీవలి కాలంలో పాక్‌కు పెద్ద తలనొప్పిగా మారింది. ఇలాంటి సమయంలో భారత్‌తో యుద్ధం అంటే పాకిస్తాన్ ఇంకా నష్టపోవాల్సిన పరిస్థితే ఉంటుంది. మరోవైపు.. సైనిక పరంగా,




ఆయుధాల పరంగా, రక్షణ శాఖ బడ్జెట్ పరంగా చూస్తే.. భారత్‌తో అసలు పాకిస్తాన్ పోటీపడే స్థితిలో కూడా లేదు. భారత్ వద్ద 14 లక్షల మంది సైనికులు ఉండగా.. పాకిస్తాన్ వద్ద కేవలం 6.5 లక్షల మంది సైన్యం మాత్రమే ఉంది. ఇక రిజర్వ్ ఫోర్స్‌లు భారత్ వద్ద 11 లక్షలు ఉండగా.. పాకిస్తాన్‌కు కేవలం 5 లక్షలు మాత్రమే ఉంది. 2024లో భారత రక్షణ బడ్జెట్ 81 బిలియన్ డాలర్లు కాగా.. పాకిస్తాన్ రక్షణ బడ్జెట్ 11 బిలియన్ డాలర్లు మాత్రమే కేటాయించారు. ఫైటర్ జెట్‌లు (సుఖోయ్-30 ఎంకెఐ, రఫేల్) భారత్ వద్ద 600 కంటే ఎక్కువ ఉండగా.. పాకిస్తాన్ వద్ద 350 (జేఎఫ్-17, ఎఫ్-16, మిరాజ్) ఉన్నాయి. యుద్ధ ట్యాంకులు భారత్ వద్ద 4,500కు పైగా ఉండగా.. పాక్ వద్ద కేవలం 2,400 మాత్రమే ఉన్నాయి. నౌకా శక్తిలో భారత్ వద్ద 1 ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్, డిస్ట్రాయర్స్, సబ్‌మెరైన్లు ఉన్నాయి. కానీ పాకిస్తాన్ వద్ద నౌకా శక్తి పరిమిత సంఖ్యలోనే ఉంది. ఇక న్యూక్లియర్ ఆయుధాలు భారత్ వద్ద 160 నుంచి 170 ఉన్నట్లు అంచనా ఉండగా.. అదే పాకిస్తాన్ వద్ద 160 నుంచి 165 అణ్వాయుధాలు ఉన్నట్లు అంచనా ఉంది. ఈ ఒక్క అణ్వాయుధాల విషయంలో మాత్రం భారత్‌ను ఢీకొట్టే సత్తా పాకిస్తాన్‌కు కనిపిస్తోంది. మిస్సైల్ శక్తిలో భారత్ వద్ద అగ్ని, బ్రహ్మోస్ వంటి అగ్రశ్రేణి బాలిస్టిక్ క్షిపణులు, క్రూయిజ్ మిస్సైళ్లు ఉన్నాయి. అదే పాక్ వద్ద షాహీన్, గౌరీ, బాబుర్ మిస్సైళ్లు ఉన్నాయి. పహల్గామ్ ఉగ్రదాడిని భారత్ చాలా తీవ్రంగా పరిగణిస్తోంది. అంతేకాకుండా ఈ దాడి చేసిన ఉగ్రవాదులు ఎక్కడ ఉన్నా తీసుకువచ్చి మట్టిలో కలిపేస్తామని.. స్వయంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర హెచ్చరికలు చేశారు. కేంద్రమంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్ కూడా ఇలాగే తీవ్రంగా స్పందించారు. నేరుగా యుద్ధమార్గాన్నే ఎంచుకోకుండా భారత్ పలు దౌత్య, ఆర్థిక పరంగా చర్యలు తీసుకుంటోంది. యుద్ధం విషయంలో భారత్ పెట్టుకున్న రూల్ మాత్రం ఎన్నటికీ మారదు. మొదట ప్రత్యర్థి దాడి చేస్తేనే.. దానికి ప్రతిస్పందించడం తప్ప.. భారత్ ఎన్నడూ మొదట యుద్ధానికి కాలు దువ్వదు. ప్రస్తుతం ఇరు దేశాల సరిహద్దుల వద్ద పర్యవేక్షణ పెరిగినా, సైన్యం, ఆయుధాలను మోహరించినా.. యుద్ధం జరగడం అనేది చివరి పరిష్కారంగా మాత్రమే రెండు దేశాలు భావిస్తున్నాయి. ఎందుకంటే ఒకసారి యుద్ధం గనక ప్రారంభమైతే.. రెండు దేశాలు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుంది. సైనిక పరంగా పాక్ కంటే అత్యంత బలంగా ఉన్న భారత్.. పాక్ కవ్విస్తే తప్ప యుద్ధభూమిలో అడుగుపెట్టదు. అయితే పాక్ వద్ద అణ్వాయుధాలు భారీగా ఉండటం.. తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఒకసారి అణ్వాయుధాలు ప్రయోగిస్తే.. దాని వల్ల కలిగే నష్టం ఊహించడం కూడా చాలా కష్టంగా ఉంటుంది.

# తాష్కెంట్ ఒప్పందానికీ చెల్లుచీటీ!

## వైదొలిగే యోచనలో పాక్.
## అంతర్జాతీయంగా 'కశ్మీర్ రచ్చ' కోసమే.

భారత్, పాకిస్థాన్ మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతలు తారస్థాయికి చేరాయి. కశ్మీర్లోని పహల్గాంలో ఉగ్రవాదుల దుశ్చర్యను నిరసిస్తూ సింధు నదీ జలాల ఒప్పందం అమలును భారత్ నిలిపివేయడం, అందుకు బదులుగా 1972 నాటి సిమ్లా అగ్రిమెంటు అమలును పాక్ సస్పెండ్ చేయడం తెలిసిందే. తాష్కెంట్ ఒప్పందం నుంచి కూడా వైదొలగాలని పాక్ తాజాగా యోచిస్తోంది. 1965లో ఇండియాతో తలెత్తిన యుద్ధానికి ముగింపు పలికేందుకు పాక్ 1966లో తాష్కెంట్ (ఉజ్బెకిస్థాన్) శాంతి ఒప్పందానికి తలూపింది. నాటి సోవియట్ యూనియన్ మధ్యవర్తిత్వంతో 1966 జనవరి 10న తాష్కెంట్ వేదికగా భారత్, పాక్ మధ్య ఈ చారిత్రక శాంతి ఒప్పందం కుదిరింది. నాటి భారత ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి, పాక్ అధ్యక్షుడు మహమ్మద్ ఆయూబ్ ఖాన్ ఈ డిక్లరేషన్ మీద సంతకాలు చేశారు. నాటి సోవియట్ రాజకీయవేత్త అలెక్సీ కోసిజిన్ ఈ కార్యక్రమానికి సోవియట్ ప్రతినిధిగా హాజరయ్యారు. భారత్, పాక్ ఇరు దేశాలూ తమ సైనిక బలగాలను ఉపసంహరించుకుని వాటిని యుద్ధానికి ముందు నాటి స్థానాలకు మళ్లించడం, ఒక దేశ అంతర్గత వ్యవహారాల్లో రెండో దేశం జోక్యం చేసుకోకుండా నివారించడంతోపాటు దౌత్య, ఆర్థిక సంబంధాలను పునరుద్ధరించడం వంటివి ఈ డిక్లరేషన్ ప్రధానాంశాలు. అయితే కశ్మీర్ వివాద పరిష్కారంలో తాష్కెంట్ ఒప్పందం విఫలమైంది. 1971లో భారత్, పాక్ నడుమ మరో యుద్ధం సంభవించడం, బంగ్లాదేశ్ అవతరణ పరిణామాలతో




1972లో సిమ్లా ఒప్పందం కుదిరింది. అలా కశ్మీర్లో నియంత్రణ రేఖ ఏర్పాటైంది. అప్పట్నుంచి భారత్, పాక్ ద్వైపాక్షిక సంబంధాల్లో సిమ్లా అగ్రిమెంటుకు ప్రాధాన్యం పెరగడంతో తాష్కెంట్ ఒప్పందం కొన్ని దశాబ్దాలుగా మరుగునపడింది. సిమ్లా అగ్రిమెంటుకే విలువ ఇవ్వకుండా పక్కకు తప్పుకున్న పాక్ తాజాగా ఆరు దశాబ్దాల నాటి తాష్కెంట్ ఒప్పందం నుంచి వైదొలగాలని యోచించడం పెద్ద విశేషమేమీ కాదు. కాకపోతే పాక్ వైఖరిని గమనించడానికి ఇదొక ఉదాహరణ. చారిత్రకంగా ప్రాధాన్యమున్న శాంతిపరమైన బాధ్యతలను నెరవేర్చకుండా తప్పుకోవడం, కశ్మీర్ అంశాన్ని అంతర్జాతీయంగా రచ్చ చేయాలని చూడటం వంటివి పాక్ వ్యూహాలుగా కనిపిస్తున్నాయి. ఇకపై కశ్మీర్ వివాదం ద్వైపాక్షికం కాదని వాదిస్తూనే, ఆ సమస్య పరిష్కారం కోసం తృతీయ పక్షం లేదా అంతర్జాతీయ జోక్యానికి పిలుపు ఇవ్వాలని పాక్ భావిస్తోంది. ఇందులో భాగమే తాష్కెంట్ ఒప్పందానికి పాక్ చెల్లుచీటీ!

# కోడలికి రెండో పెళ్లి చేసి, కన్నీటితో సాగనంపిన 'మామగారు'

కన్నవారిని, ఉన్న ఊరిని వదిలి, కోటి ఆశలతో అత్తింటికి చేరే కోడళ్లను కన్న కూతురిలా చూసుకునే కుటుంబాలు చాలా ఉన్నాయి. కానీ కొడుకు మరణం తరువాత కోడల్ని అక్కున చేర్చుకుని ఆదరించడమే కాకుండా, ఆమెకు మరో జీవితాన్ని ప్రసాదించిన కుటుంబాలు చాలా అరుదుగా ఉంటాయి. అలాంటి ఒక హృద్యమైన కథనం నెట్టింట వైరల్‌గా మారింది. అనేక ప్రశంసలు దక్కించుకుంది. గుజరాత్‌లోని అంబాజీ నివాసి ప్రవీణ్ సింగ్ రాణా. ముదిమి వయసులో ఆదు కుంటాడనుకున్న పెద్ద కుమారుడు సిద్ధరాజ్ సింగ్ అర్ధాంతరంగా కన్నుమూశాడు. దీంతో తనతో పాటు కోడలు, నెలల వయస్సున్న చిన్న బిడ్డ అనాథలైపోయారు. కానీ ఇక్కడే ప్రవీణ్ సింగ్ తన పెద్దరికాన్ని చాటుకున్నాడు. కోడలికి తండ్రి స్థానంలో నిలబడ్డాడు. చక్కగా పెళ్లి చేసి అత్తారింటికి సాగనంపాడు. కోడలి, మనవరాల్ని కన్నీటితో సాగనంపడం విశేషంగా నిలిచింది.

### కొడుకు మరణం

2024లో దీపావళి పండుగ సందర్భంగా ఆకస్మిక గుండెపోటు రావడంతో కన్నుమూశాడు. ఈ సంఘటనతో సిద్ధరాజ్ భార్య కృష్ణ, చిన్నారి దీక్షితతో సహా కుటుంబం మొత్తం దిగ్భ్రాంతికి లోనైంది. ఇక జీవితాంతం భర్తలేకుండా గడపాల్సి ఉంటుందని, తండ్రి లేకుండా తన కుమార్తెను ఎలా పెంచాలంటూ కృష్ణ అంతులేని శోకంలో మునిగిపోయింది.



చుట్టుపక్కల సమాజం కూడా అలానే అనుకుంది. కానీ ప్రవీణ్ మనసు వేరేలా ఆలోచించింది. తన కుమార్తెలా చూసుకున్నాడు. సమాజం అభిప్రాయాలను, భయాలను పట్టించుకోకుండా, తన కొడుకు ప్రాణ స్నేహితుడు సంజయ్‌తో తన కోడలి కృష్ణకు వైభవంగా పెళ్లి జరిపించాడు. కోడలితో పాటు, మనవరాలు దీక్షిత తరలి పోతోంటే, తన తల్లితో వెళ్లిపోయినప్పుడు తాత భావోద్వేగంగా కన్నీళ్లు పెట్టుకున్నాడు. దీంతో నెటిజన్లు ప్రవీణ్,కుటుంబంపై ప్రశంసలు కురిపించారు. ఇలాంటి ప్రేమ, ఆప్యాయతలు కదా నేటి సమాజానికి కావాల్సింది అంటూ వ్యాఖ్యానించారు. కృష్ణను రెండో పెళ్లి చేసుకున్న సంజయ్ ప్రవీణ్‌కు ధన్యవాదాలు తెలిపారు. సిద్ధరాజ్ తన చిన్ననాటి స్నేహితుడనీ, కృష్ణను కొంతకాలంగా తనకు తెలుసునని చెప్పారు. కృష్ణ, దీక్షితను కంటికి రెప్పలా చూసుకుంటానని సిద్ధరాజ్ కుటుంబానికి సంజయ్ హామీ ఇచ్చాడు. తన స్నేహితుడి కుమార్తె , కోడలికి కొత్త జీవితాన్ని ఇవ్వాలనుకున్నాను. దీని గురించి ప్రవీణ్ సింగ్‌తో మాట్లాడాను. ఆయన మా పెళ్లికి అంగీకరించారు అని చెప్పుకొచ్చాడు. అటు కృష్ణ కూడా అత్త మామలకు కన్నీటితో కృతజ్ఞతలు తెలిపింది.

## పాక్ పౌరులను తక్షణమే వెనక్కి పంపించండి



**న్యూఢిల్లీ :** పాకిస్థాన్ పౌరుల విషయంలో కేంద్ర ప్రభుత్వం మరో అడుగు ముందుకు వేసింది. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు శుక్రవారం ఫోన్ చేశారు. పాక్ పౌరుల్ని గుర్తించి తక్షణమే వెనక్కి పంపాలని ఆదేశించినట్లు సమాచారం. పహల్గం ఉగ్రదాడి తర్వాత పాకిస్థానీయుల వీసాలు కేంద్రం రద్దు చేసిన సంగతి తెలిసిందే. వారం లోపు దేశం విడిచిపోవాలంటూ ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలోనే తాజాగా రాష్ట్రాలను కేంద్ర హోం శాఖ మరోమారు అప్రమత్తం చేసింది. మరోవైపు వివిధ రాష్ట్రాల్లో ఉన్న పాకిస్థానీయులపై పోలీసులు నజర్ వేశారు. పాక్ పౌరులకు సంబంధించిన వివరాలను పోలీసులు ఆరా తీస్తున్నారు. హైదరాబాద్ స్పెషల్ బ్రాంచ్‌లో 208 మంది పాకిస్తానీయులు నమోదు అయినట్లు తెలుస్తోంది. వీరిలో లాంగ్ టర్మ్ వీసా ఉన్నవాళు 156 మంది.. షార్ట్ టర్మ్ వీసా కలిగిన వారు 13 మంది ఉన్నట్లు తేలింది. వీళ్లను రెండు రోజుల్లో వెళ్లిపోవాలని పోలీసులు సూచించినట్లు సమాచారం.

### నల్లరిబ్బన్‌లతో నమాజ్‌కు..

పహల్గాం ఉగ్రదాడిని ఖండిస్తూ.. మృతుల కుటుంబాలకు సంఘీభావం తెలుపుతూ మక్కా మసీదులో నల్ల రిబ్బన్లతో ముస్లింలు నమాజ్‌కు హాజరయ్యారు. మరోవైపు.. శాస్త్రిపురంలోని ఒక మసీదులో ఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ నమాజ్ కోసం వచ్చిన వాళ్లకు నల్లటి రిబ్బన్ పంపిణీ చేశారు.

## కశ్మీర్ కొండల్లో ఉగ్రవాదులు

**శ్రీనగర్ :** జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలోని బైసరన్ వ్యాలీలో జరిగిన ఉగ్రదాడి దేశవ్యాప్తంగా ఆగ్రహాన్ని రేకెత్తించింది. లష్కర్?ఎ?తొయిబాతో సంబంధం ఉన్న ది రెసిస్టెన్స్ ఫ్రంట్ (టీఆర్ఎఫ్) బాధ్యత వహించిన ఈ దాడిలో 26 మంది, అందులో 25 మంది భారతీయులు, ఒక నేపాలీ పౌరుడు మరణించారు. ఉగ్రవాదులు కార్బైన్‌లు, అఓ?47 రైఫిళ్లతో పర్యాటకులపై విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. ఈ ఘటన తర్వాత, కేంద్ర ప్రభుత్వం భారత సైన్యానికి పూర్తి స్వేచ్ఛను మంజూరు చేసింది, ఉగ్రవాదులను అంతమొందించేందుకు తీవ్ర శోధన కార్యకలాపాలను ప్రారంభించింది. పహల్గాం దాడి తర్వాత, భారత సైన్యం, స్పెషల్ ఆపరేషన్స్ గ్రూప్ సంయుక్తంగా పూంఛ్, బారాముల్లా, పహల్గాం అడవుల్లో ఉగ్రవాదుల కోసం భారీ శోధనను ప్రారంభించాయి. హెలికాప్టర్‌లు, డ్రోన్‌లతో ప్రతి అంగుళాన్ని జల్లెడ పడుతున్నాయి. ఈ ఆపరేషన్‌లో అత్యాధునిక సాంకేతికత ఉపయోగించబడుతోంది, ఇందులో డీఆర్‌డీఓ అభివృద్ధి చేసిన నెత్రా డ్రోన్‌లు 240 డిగ్రీల కవరేజ్‌తో రియల్?టైమ్ డేటాను అందిస్తాయి. ఇజ్రాయెల్ నుంచి దిగుమతి చేసుకున్న ఇఐ/ఎ?2090 రాడార్ సిస్టమ్స్ 450 కిలోమీటర్ల పరిధిలో లక్ష్యాలను గుర్తిస్తాయి. ఇస్రో ఉపగ్రహాల నుంచి పొందిన రియల్?టైమ్ ఇమేజరీ ఉగ్రవాదుల స్థానాలను ఖచ్చితంగా గుర్తించడంలో సహాయపడుతోంది.

## ఇరు దేశాలు సంయమనం పాటించాలి



పహల్గాంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడి ని భారత్ సహా యావత్ ప్రపంచం తీవ్రంగా ఖండిస్తోంది. ఐక్యరాజ్యసమితి కూడా ఈ దాడిని హేయమైనదిగా అభివర్ణించింది. జమ్ముకశ్మీర్‌లో ఆందోళనకర పరిస్థితిని ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్ నిశితంగా పరిశీలిస్తున్నారని ఐరాస అధికార ప్రతినిధి స్టీఫెన్ దుజారిక్ తెలిపారు. ఉగ్రదాడిని ఐరాస తీవ్రంగా ఖండిస్తోందన్న ఆయన ప్రస్తుతం ఇరుదేశాలు సంయమనం పాటించాలని సూచించారు. 'జమ్ముకశ్మీర్‌లో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని ఐరాస తీవ్రంగా ఖండిస్తోంది. పౌరులపై దాడి ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు. గుటెర్రస్ ఈ ఆందోళనకర పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్నారు. భారత్-పాకిస్థాన్ దేశాలు సంయమనం పాటించాలని కోరుతున్నాం. ఇరుదేశాల మధ్య ఏదైనా సమస్య ఉంటే శాంతియుత చర్చలతో వాటిని పరిష్కరించుకుంటారని ఆశిస్తున్నాం' అని పేర్కొన్నారు. ఉగ్రదాడికి ప్రతిగా సింధూ నదీ జలాల ఒప్పందం అమలును భారత్ నిలిపివేయడంపై మీడియా ప్రశ్నించగా.. ఈ ఉద్రిక్తతల వేళ ఇరుదేశాలు సంయమనం పాటించి, పరిస్థితులు మెరుగుపడేలా చర్యలు తీసుకుంటాయని ఆశిస్తున్నామని చెప్పారు. గత మంగళవారం మధ్యాహ్నం పహల్గాంలో సైనిక దుస్తుల్లో వచ్చిన ఉగ్రవాదులు పర్యాటకులే లక్ష్యంగా కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. పదుల సంఖ్యలో గాయపడ్డారు. మరికొందరు ప్రాణాలతో తప్పించుకున్నారు.

## ఉగ్రదాడిపై ప్రభుత్వం తీసుకునే ఏ చర్యకైనా మద్దతిస్తాం : రాహుల్‌గాంధీ



భారతీయులంతా ఐక్యంగా ఉండటం చాలా అవసరమని, తద్వారా ఉగ్ర చర్యలను, వారి లక్ష్యాలను దీటుగా ఎదుర్కోవచ్చని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ అన్నారు. పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని విపక్షాలన్నీ ముక్తకంఠంతో ఖండించాయని, ఈ దాడికి ప్రతిగా ప్రభుత్వం ఏ చర్యలు తీసుకున్నా తాము మద్దతిస్తామని ఆయన స్పష్టంచేశారు. ఇవాళ శ్రీనగర్‌లో పర్యటించిన రాహుల్ గాంధీ.. జమ్ముకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్‌తో, సీఎంతో భేటీ అయ్యారు. అనంతరం ఉగ్రదాడి బాధితులను కలిసి మాట్లాడారు. సమాజాన్ని ముక్కలు చేయడం, సోదరుల మధ్య తగాదాలు సృష్టించడమే ఉగ్రవాదుల పని అని రాహుల్‌గాంధీ అన్నారు. భారతీయులంతా ఐక్యంగా ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడం ఎంతో ముఖ్యమని చెప్పారు. కశ్మీర్‌తోపాటు దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన వారిపై కొందరు దాడులు చేయడం అత్యంత బాధాకరమని, మనందరం ఐక్యంగా ఉండి ఉగ్రవాదాన్ని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. తాను లెఫ్టినెంట్ గవర్నర్‌తో, ముఖ్యమంత్రితో భేటీ అయ్యానని, దాడి గురించి వారు వివరించారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని వారిద్దరికీ తాను హామీ ఇచ్చానని తెలిపారు.

# చుక్క నీరు పోనివ్వం



-మొదటిపేజీ తరువాయి

జమ్ముకశ్మీర్ అంతటా భద్రత బలగాలను మోహరించారు. శ్రీనగర్ విమానాశ్రయంలో భద్రతను పెంచారు. అన్ని వైమానిక స్థావరాల్లో యుద్ధ విమానాలను సిద్ధం చేస్తున్నారు. సైనికులను సరిహద్దులకు తరలిస్తున్నారు. కాగా.. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది శుక్రవారం ఉదయం శ్రీనగర్‌కు చేరుకుని భద్రత పరిస్థితిని సమీక్షించారు.

**పాక్ దుస్సాహసం..ఎల్‌వోసీ వద్ద కాల్పులు**

పహల్‌గామ్‌లో పర్యాటకులపై ఉగ్రదాడి నేపథ్యంలో సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేసిన భారత్‌పై పాకిస్థాన్ కాల్పులకు తెగబడింది. కాల్పుల విరమణను ఉల్లంఘించి నియంత్రణ రేఖ (ఎల్‌వోసీ) వెంబడి శుక్రవారం కొన్ని ప్రాంతాల్లో భారీఎత్తున కాల్పులు ప్రారంభించింది. భారత సైన్యాధిపతి జనరల్ ఉపేంద్ర ద్వివేది శ్రీనగర్, ఉధంపూర్‌లో పర్యటించడానికి కొన్ని గంటల ముందు ఈ దుశ్చర్యకు దిగింది. అయితే భారత జవాన్లు దీటుగా తిప్పికొట్టారు. కాగా.. ఎల్‌వోసీ వెంబడి పాక్ తన సేనలను రెట్టింపు చేసింది. భారత్ ఏ క్షణమైనా సైనిక దాడి చేయవచ్చన్న అంచనాతో పెద్దఎత్తున బలగాలను తరలిస్తోంది. అయితే సైనికులంతా బంకర్లలోనే ఉండి.. పరిస్థితిని సమీక్షించాలని ఆదేశించింది. పాక్ ఆపరేషనల్ కంట్రోల్-కమాండ్ చూసే పదాతిదళం పూర్తి సన్నద్ధతతో ఉండాలని ఆర్మీ చీఫ్ అసీమ్ మునీర్ ఆదేశించారు.

**అది ముమ్మాటికీ ఉగ్రదాడే!**

జమ్ముకశ్మీర్‌లోని పహల్ గామ్‌లో జరిగిన ఉగ్ర దాడిని అమెరికాలోని ప్రముఖ మీడియా సంస్థ 'న్యూయార్క్ టైమ్స్'.. 'తీవ్రవాద దాడి'గా పేర్కొనడాన్ని అగ్రరాజ్యానికి చెందిన విదేశీ వ్యవహారాల హౌస్ కమిటీ తీవ్రంగా ఖండించింది. "అది ముమ్మాటికీ ఉగ్రదాడే. మీరు తీవ్రవాద దాడి అని ఎలా తీర్మానిస్తారు?" అని మీడియా సంస్థను నిలదీసింది. అంతేకాదు.. సదరు పత్రిక ఈ కథనానికి పెట్టిన శీర్షికను సవరించి 'తీవ్రవాదులు' అనే పదాన్ని 'ఉగ్రవాదులు'గా మార్చి సామాజిక మాధ్యమం ఎక్స్‌లో కమిటీ సభ్యులు షేర్ చేశారు

# జాతీయ ప్రాజెక్టుగా రాజధాని?

**విజయవాడ :** నవ్యాంధ్ర రాజధాని అమరావతిని.. ఇప్పటి వరకు ఊహిస్తున్న దానికి భిన్నంగా.. మరింత డెవలప్ చేసేందుకు సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి సర్కారు ప్రయత్నాలుచేస్తోంది. దీనిలో భాగంగా.. రాజధానిని జాతీయ ప్రాజెక్టుగా తీర్చిదిద్దేందుకు ఉన్న అన్ని మార్గాలను అన్వేషిస్తోంది. ఈ క్రమంలో ప్రధాన జాతీయ రహదారులతో రాజదానిని అనుసంధానించే ప్రక్రియకు సీఎం చంద్రబాబు ప్రయత్నిస్తున్నారు. ఇది పూర్తయితే.. అమరావతి.. అందరిదీ అనే భావనను మరింత పెంచి.. దీనిని పొరుగు రాష్ట్రాలకు కూడా చేరువ చేయనున్నారు. ప్రపంచ దేశాల నుంచి పెట్టుబడులు పెట్టేవారిని ఆహ్వానిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం.. దీనికి తగిన విధంగా ఏర్పాట్లు చేస్తోంది. అంతర్జాతీయ విమానాశ్రయం అమరావతిలోనే ఉండేలా చర్యలు తీసుకుంటోంది. దీనికి సంబంధించి మరో 30-40 వేల ఎకరాల భూమిని సేకరించే దిశగా అడుగులు వేసింది. ఇది పూర్తయ్యేందుకు రెండేళ్ళ గరిష్ఠ సమయాన్ని నిర్దేశించుకుంది. ఇక, ఈ క్రమంలోనే రహదారుల విస్తరణకు కూడా.. కీలక నిర్ణయాలు తీసుకుంది. దీనిలో భాగంగా.. చెన్నై-కోల్‌కతా -హైదరాబాద్‌లతో రాజధానిని అనుసంధానించే జాతీయ రహదారుల ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టింది. 2015-19 మధ్యే దీనికి సంబంధించిన కార్యాచరణ రూపొందించినా.. వివిధ కారణాలతో ముందుకు సాగలేదు. కానీ.. ఇప్పుడు దీనిని సాకారం చేసుకునే దిశగా అడుగులు వేస్తోంది. తద్వారా.. రాజధానిని దేశవ్యాప్తంగా.. అన్ని ప్రాంతాలకు అనుసంధానించాలని నిర్ణయించింది. దీనిలో కీలకమైన మూడు రహదారులపై మాస్టర్ ప్లాన్‌రెడీ చేసుకుంది. ఎలివేటెడ్ కారిడార్-5, ఎలివేటెడ్ కారిడార్-13, నేషనల్ హైవే ? 13లను నిర్మించి..వాటి ద్వారా హైదరాబాద్, చెన్నై, కోలకత వంటి నగరాలకు అమరావతిని కలుపుతారు.. తద్వారా.. దేశవ్యాప్తంగా రహదారి కనెక్టివిటీ మెరుగుపడుతుంది. పలువురుపెట్టుబడి దారులు.. కూడా..ఈ మార్గాలపై ఇటీవల సీఎం చంద్రబాబుతో చర్చించారు.



దీంతో ఈ విషయంపై తాజాగా సర్కారు కీలక నిర్ణయం తీసుకుంది. అదేసమయంలో కేంద్రానికి కూడా సమాచారం పంపించి.. ఆయారహదారుల నిర్మాణంపై క్లారిటీతీసుకుంటారు. దీంతో అమరావతి రాజధానిని జాతీయ ప్రాజెక్టుగా మరింత తీర్చిదిద్దాలని చంద్రబాబు భావిస్తున్నారు.

**పటేల్ తరహాలో**

అమరావతిలో 600 అడుగుల ఎత్తులో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అమరావతిలోని నీరుకొండపై 600 అడుగుల ఎత్తులో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేయనున్నారు. విగ్రహ బేస్‌లో ఎన్టీఆర్ జీవితం, కళాకృతులు, మినీ థియేటర్ తదితరాలు ఉండనున్నాయి. డీపీఆర్ తయారీకి కన్సల్‌టెంట్ కోసం టెండర్లు ఆహ్వానించారు. నందమూరి తారకరామారావు భారీ విగ్రహాన్ని అమరావతిలో ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. రెండు రోజుల కిందట మునిసిపల్ శాఖ మంత్రి పి.నారాయణ, సీఆర్‌డీఏ కమిషనర్ కన్నబాబు, ఏడీసీ సీఎండీ లక్ష్మి పార్థసారథి గుజరాత్ పర్యటనలో సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహాన్ని సందర్శించి వచ్చారు. ప్రాథమిక అంచనాల మేరకు 600 అడుగుల ఎత్తులో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్టు తెలుస్తోంది. ఇందులో నీరుకొండ ఎత్తు 300 అడుగులు ఉంటుంది. దీని మీద 100 అడుగుల ఎత్తులో బేస్‌ను నిర్మిస్తారు. ఈ బేస్‌లోనే ఎన్టీఆర్ మెమోరియల్ హాల్, ఎన్టీఆర్ మ్యూజియం, ఎన్టీఆర్ జీవిత చరిత్ర తెలుసుకునేలా కళాఖండాలు, మినీ థియేటర్, కన్వెన్షన్ సెంటర్ ఉంటాయి. ఈ బేస్ పైన 200 అడుగుల ఎత్తైన ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నారు.

# 2న పనుల పునరుద్ధరణ ప్రారంభానికి రండి

-మొదటిపేజీ తరువాయి

విశాఖ ఉక్కు కర్మాగారం పనితీరును వివరించారు. రాజధాని పనులు ప్రారంభించేందుకు తాను తప్పకుండా వస్తానని చెప్పిన మోదీ..రాజధానిని వేగవంతంగా నిర్మించేందుకు పలు సూచనలు చేశారు. దేశంలో అనేక మౌలిక సదుపాయాలను తన ప్రభుత్వం ఎంత వేగంగా నిర్మించిందో సీఎంకు తెలియజేశారు.అమరావతిలో పచ్చదనం పెంచేందుకు అధికప్రాధాన్యం ఇవ్వాలని.. జపాన్ వన్య శాస్త్రవేత్త అకిరా మియావకీ అనుసరించిన అటవీ మొక్కల పెంపకం పద్ధతులను అమలు చేయాలని సూచించారు. ముఖ్యంగా పట్టణాల్లో స్వయం ఆధాత సాంద్ర అడవులను పెంచేందుకు మియావాకీ సహజ అటవీ విధానాలు తోడ్పడతాయని, జీవ వైవిధ్యానికి కూడా ఉపయో గమని పేర్కొన్నారు.

**నిరంతర సాయానికి ధన్యవాదాలు..**

ప్రధానిని కలిసి వచ్చాక చంద్రబాబు 'ఎక్స్'లో వివరాలు పంచుకున్నారు. ప్రపంచ స్థాయి రాజధానిని నిర్మించేందుకు మోదీ దూరదృష్టితో కూడిన సూచనలు చేశారని, వాటిని అమలు చేస్తామన్నారు. 'రాష్ట్రానికి కేంద్రం చేస్తున్న నిరంతర సహాయానికి ప్రధానికి కృతజ్ఞతలు తెలిపాను. అలాగే ఎస్సీ వర్గీకరణకు కేంద్రం ఆమోదం తెలిపినందుకు.. ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ, ఆర్సెలర్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ప్లాంటుకు మద్దతిచ్చినందుకు.. బీపీసీఎల్ రిఫైనరీ మంజూరు చేసినందుకు, ఇందులో ఆరాంకో భాగస్వామ్యాన్ని ఖరారు చేసినందుకు ధన్యవాదాలు తెలియజేశాను. ఈసారి రాష్ట్ర పర్యటనలో శ్రీశైలాన్ని కూడా సందర్శించాలని కోరాను' అని వివరించారు. ఏపీ పర్యటన సందర్భంగా ప్రధాని ప్రకటించాల్సిన అభివృద్ధి పథకాల గురించి కూడా వారి మధ్య చర్చ జరిగినట్లు తెలిసింది.

**ఉగ్రవాదులకు గట్టిగా జవాబివ్వాలి: బాబు**



పహల్‌గామ్‌లో జరిగిన దారుణమైన ఉగ్రదాడి తమకు తీవ్ర ఆందోళన కలిగించిందని, ఉగ్రవాదులకు గట్టి సమాధానమిచ్చి తీరాలని చంద్రబాబు ప్రధానితో అన్నారు. ఉగ్రవాదంపై పోరులో రాష్ట్ర ప్రజలు, ప్రభుత్వం కేంద్రానికి అండగా నిలుస్తారని.. ఉగ్రవాదులకు గుణపాఠం చెప్పేందుకు తీసుకునే ఏ నిర్ణయానికైనా తమ పూర్తి మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు.

# క్రియాశీలక రాజకీయాల్లోకి భువనమ్మ..

**నెల్లూరు :** ప్రజా నాయకుడు.. లేదా నాయకురాలు.. కావడానికి జెండా పట్టుకునే తిరగాల్సిన అవసరం లేదని.. ఈ దేశంలో అనేక మంది నిరూపించారు. ప్రజల సమస్యలు తెలుసుకుని, వాటిని పరిష్కరించే ప్రయత్నం చేస్తూ.. ప్రజల మనసుల్లో చోటు దక్కించుకున్నవారు ఎందరో ఉన్నారు. అంత మాత్రాన వారు రాజకీయా ల్లో పాల్గొని పోటీ చేయాల్సిన అవసరం ఉండదు. ఇలాంటి వారిలో నర్మదాబచావో(నర్మదా నదిని రక్షించండి) పేరుతో ఉద్యమించిన మేధా పాట్కర్ వంటివారు ఉన్నారు.ఇప్పుడు అలానే అప్రకటిత ప్రజానేతగా.. సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వర నిలుస్తున్నారు. ఆమె.. ప్రజలకు చేరువ కావడం.. వారి సమస్యలు పరిష్కరించడంపై ప్రత్యేక దృష్టి పెడుతున్నారు. నారా వారి సొంత నియోజకవర్గం కుప్పంలో ఎక్కువగా పర్యటిస్తున్నారు. నెలకు మూడు నుంచి నాలుగురోజుల పాటు అక్కడే ఉంటున్నారు. ఇక్కడ మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తున్నారు. సాయం చేస్తున్నారు. అభివృద్ధి పనులు కూడా చేపడుతున్నారు.అంతేకాదు.. ఒక్కకుప్పమే అయితే.. భువనేశ్వరి గురించి.. ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం ఉండదు. ఎన్టీఆర్ జిల్లా నుంచి ఖమ్మం వరకు కూడా.. ఆమె తన ప్రజా ప్రస్థానాన్ని పరుగులు పెట్టిస్తున్నారు. కృష్ణాజి ల్లాలోని తన తండ్రి గ్రామం నిమ్మకూరులో పెద్ద ఎత్తున పాఠశాలను నిర్మిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పేద విద్యార్థులను ఎంపిక చేసి.. వారికి స్కాలర్ షిప్పులు అందిస్తున్నారు. ఎన్టీఆర్ ట్రస్టును మరింత బలోపే తం చేసి.. పేదలకు, సమాజంలో అణగారిన వర్గాలకు ఆసరా చూపిస్తున్నారు.ఇదంతా స్వచ్ఛంద సేవే కదా.. ప్రజానేత ఎలా అవుతారన్న ప్రశ్నలు సహజం. అయితే.. కేవలం స్వచ్ఛం ద సేవకు మాత్రమే భువనేశ్వరి పరిమితం కాలేదు. అవసరానికి తగిన విధంగా రాజకీయ అవతారం కూడా ఎత్తుతున్నారు. గత ఎన్నికల్లో ఊరూ వాడా ప్రచారం చేశారు. ఇప్పుడు కూడా.. పీ4 పథకంపై ఆమె అంతర్గతంగా పారిశ్రామిక వేత్తలతో చర్చిస్తున్నారు. వీరిలో మహిళా పారిశ్రామికవేత్తలను ఒప్పించే పనిలో ఉన్నారు. తద్వారా.. చంద్రబాబు ఆశయాలకు దన్నుగా నిలిచే ప్రయత్నం చేస్తున్నారు. సో.. భువనేశ్వరి రాజకీయ నేత కాకపోవచ్చు.. కానీ, అప్రకటిత ప్రజానేతగా మాత్రం గుర్తింపు పొందుతున్నారనడంలో సందేహం లేదు. ఇటీవల కుప్పం డిగ్రీ కాలేజీలో భువనేశ్వరి ముఖాముఖిలో పాల్గొన్నారు. డ్రగ్స్, గంజాయి యువతను నాశనం చేస్తోందన్నారు. "వారి స్వలాభం కోసం చాలా మంది మిమ్మల్ని టెంప్ట్ చేస్తారు. చాలా జాగ్రత్తగా ఉండాలి. రోల్ మోడల్ పెట్టుకోవాలి" అని విద్యార్థులకు సూచించారు. ప్రతి పురుషుని సక్సెస్ మహిళతోనే ముడి పడి ఉంటుందన్నారు. "కాలేజ్ డేస్ గుర్తుకు వస్తున్నాయి. ఆషామాషీగా వెళ్లి మీరందరూ చేసేదే నేను కూడా కాలేజ్‌లో చేసేదాన్ని. మిమ్మల్ని చూసి గర్వంగా ఉంది. ఫ్యూచర్ ఆఫ్ ఇండియా అవర్ ఆంధ్రప్రదేశ్ లీడర్ ప్రతి ఒక్కరిలో ఉంటుంది. మీ హక్కుకోసం నడవాలి. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి మీకోసం సంపాదిస్తున్నారు. అది ఈజీ కాదు. హార్డ్ వర్క్. ఏదీ ఫ్రీగా రాదు. కష్టంతోనే వస్తుంది. బాలికలకు పట్టుదల, ధైర్యం, మీమీద నమ్మకం ఉండాలి. పెళ్లి అయ్యేదాకా ఒకటి, తర్వాత మరొకటి. రాజకీయాల్లో బిజినెస్‌లో నన్ను నేను లాక్కుని ముందుకు వెళ్ళాను. మన ధైర్యం మనకుండాలి" అని వెల్లడించారు.ముందు నందమూరి కుమార్తెను.. బాబు భార్య సెకండ్. ఒక మహిళగా నేనేమిటి అనేది నాకు తెలుసు. మనందరిలోనూ ఆ శక్తి ఉంది. ఫోకస్ పనిలోపెడితే ముందుకు వెళ్ళచ్చు. హౌస్ వైఫ్ ఉన్నప్పుడు హెరిటేజ్ చూసుకోమన్నారు. నాకే ఏమీ తెలియదు. ఎండీగా బాధ్యతలు ఇచ్చారు. అందరినీ ఒకటే అనుకున్నాను. జీవితాలు బాగుంటాయి. హార్డ్ వర్క్ మీద నమ్మకం పెట్టాలి. నాన్నకంటే గొప్పవాడివి కావాలి. చేయకపోతే నీ ఫ్యూచర్ ఆగుతుంది అని నా కుమారునికి చెప్పా. మీ భవిష్యత్తు నీ చేతిలో ఉంది. ఎవరూ రారు. బద్ధకం ఉంటే జీవితంలో ఎదగలేరు. మీరే ఫ్యూచర్ లీడర్స్, ఏ రంగంలోనైనా. డిసిప్లిన్ ముఖ్యం. నాకు డిసిప్లిన్ ఎక్కువ. స్ట్రిక్ట్ నెస్ లేకపోతే నేను ముందుకు వెళ్లలేను. ఉద్యోగాలకు, ఆర్గనైజేషన్ టీమ్ వర్క్ ఉండాలి. అందరూ మనమే అంటేనే భవిష్యత్తు. సంతోషంగా కార్యక్రమం చేపట్టాలి. జీవితంలో టీచర్స్‌ను మరచిపోవద్దు. రెస్పెక్ట్ ఇవ్వాలి వారికి. అందరిలో ఉంటాయి తప్పులు. ఒక వేలు చూపిస్తే 4 వేళ్ళు మనల్ని చూపిస్తాయి. ఇవన్నీ ఎదుర్కొన్నాను నేను. వ్యాపారం, ఉద్యోగం అన్నింటిలోనూ ఆడపిల్ల దేనిలోనూ తక్కువకాదు. నా జీవితంలో చూస్తున్నాను. సోషల్ మీడియా, యూట్యూబ్ మిమ్మల్ని మీ కుటుంబం నుంచి దూరం చేస్తుంది. కుటుంబానికి ఇంపార్టెన్స్ ఇవ్వండి. ఫోన్లు, సోషల్ మీడియా కుటుంబాలకు దూరం అవుతున్నారు" అని తెలిపారు.

## పిఠాపురంలో 100 పడకల ఆసుపత్రికి శంకుస్థాపన

-మొదటిపేజీ తరువాయి

ఎన్నికల ప్రచార సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఈ ఆసుపత్రి నిర్మాణం చేపట్టినట్టు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 9 నెలల కాలంలోనే నియోజకవర్గంలో రూ.100 కోట్లతో అభివద్ధి పనులు చేపట్టినట్టు చెప్పారు. అనంతరం పిఠాపురం నియోజకవర్గంలో వ్యవసాయ యంత్ర పరికరాలు, మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేయడంతో పాటు కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు.

## ఉగ్రదాడులను నియంత్రించడంలో మోదీ ప్రభుత్వం విఫలం

-మొదటిపేజీ తరువాయి

సమావేశం శుక్రవారం) విజయవాడలోని కాంగ్రెస్ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో షర్మిల, కాంగ్రెస్ జాతీయ, రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు. ఈ సదర్భంగా షర్మిల మీడియాతో మాట్లాడుతూ... అన్నివర్గాల వారికి సమాన న్యాయం చేయాలనేది కాంగ్రెస్ సిద్ధాంతని ఉద్ఘాటించారు. 50 శాతం రిజర్వేషన్ ఎత్తి వేసి.. అవసరమైన మేరకు అమలు చేయాలని అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ ఉద్యమంగా తాము ప్రజల్లోకి వెళ్తామని అన్నారు. ఉగ్రవాదుల దాడులను నియంత్రణ చేయడంలో మోదీ ప్రభుత్వం విఫలమైందని ఆరోపణలు చేశారు. పర్యాటకులు చనిపోతుంటే.. అక్కడ ఉన్న భద్రత దళాలు ఏమయ్యాయని ప్రశ్నించారు. అసలు దాడులు జరుగుతాయనే నిఘావర్గాల సమాచారం ఉందా లేదా అని ప్రశ్నించారు. పక్క దేశం వాళ్లు వచ్చి దాడులు చేస్తే అడ్డుకోలేరా అని షర్మిల నిలదీశారు. మన దేశం మీద జరిగిన ఉగ్రవాద దాడే ఇదని షర్మిల చెప్పారు. మనమంతా కలిసి ఐక్యంగా ఎదుర్కొందామని అన్నారు. బీజేపీ మత రాజకీయాల కోసం ఉగ్రదాడి ఘటనను వాడుకుంటుందని.. ఇది చాలా బాధాకరమని చెప్పారు. అక్కడ ముస్లింలను కూడా చంపేశారని.. అది హిందువులపైన దాడిగా ఎలా చెబుతారని ప్రశ్నించారు. ఆ ప్రాంతం చాలా సురక్షితంగా ఉందని.. మోదీ బ్రాండ్ అంబాసిడర్‌గా ప్రచారం చేసుకున్నారని గుర్తుచేశారు. వారి మాటలు నమ్మి వెళ్లినందుకు అమాయకులు ప్రాణాలు కోల్పోయారని చెప్పారు. మరి ఈ విషయంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. న్యాయపథ్ ద్వారా ప్రజల్లోకి రాజ్యాంగం పరిరక్షణ అంశాలను తీసుకెళ్లే విధంగా కార్యాచరణ సిద్ధం చేశామని సీడబ్ల్యూసీ సభ్యులు కొప్పుల రాజు అన్నారు. సామాజిక న్యాయం విషయంలో మైనారిటీలు, ఎస్సీ, ఎస్టీ, బీసీలకు బీజేపీ అన్యాయం చేస్తోందని విమర్శలు చేశారు. కాంగ్రెస్ 40 రోజుల పాటు రాజ్యాంగ పరిరక్షణ క్యాంపెయిన్ నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. బీజేపీ ప్రభుత్వం అంబేద్కర్ రాజ్యాంగాన్ని కాదని.. సొంత రాజ్యాంగం అమలు చేస్తుందని విమర్శించారు. 1949లోనే అంబేద్కర్ స్వయంగా చెప్పారని.. రాజ్యాంగ నిర్మాణంలో కాంగ్రెస్ నేతలు సహకరించారని గుర్తుచేశారు. ఇప్పుడు బీజేపీ అసత్యాలు ప్రచారం చేస్తోందని.. వాటినే తాము ప్రజల్లోకి తీసుకెళ్తామని కొప్పుల రాజు వెల్లడించారు.

## వంశీ ఇంకెన్నాళ్లు...

**విజయవాడ :** గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని పోలీసులు అరెస్టయి దాదాపు డెబ్బయి రోజులు అవుతుంది. అయినా ఆయన ఇంకా జైలులోనే మగ్గుతున్నారు. కేసుల మీద కేసులు ఆయనపై వరస పెట్టి పెడుతున్నారు. అందుకోసమే బెజవాడ జిల్లా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. వల్లభనేని వంశీని టీడీపీ కార్యాలయంలో ఉన్న సత్యవర్ధన్ కిడ్నాప్, బెదిరింపుల కేసులో వల్లభనేని వంశీని ఈ ఏడాది ఫిబ్రవరి 13న అరెస్ట్ చేశారు. అంటే నేటికి వల్లభనేని వంశీ అరెస్టయి దాదాపు డెబ్బయి రోజులవుతుంది. కొన్ని కేసుల్లో బెయిల్ వస్తున్నా మరికొన్ని కేసుల్లో మాత్రం బెయిల్ లభించడం లేదు. అందుకే ఆయన విజయవాడ జిల్లా జైలులోనే మగ్గిపోతున్నారు.. గన్నవరం పోలీస్ స్టేషన్ లో నమోదైన రెండు కేసుల్లో పీటీ వారెంట్లు జారీ అయ్యాయి. వారెంట్లపై నేడు విచారణ చేపట్టనున్న న్యాయస్థానం నిర్ణయాన్ని వెలువరించనుంది. కేవలం సత్యవర్ధన్ కిడ్నాప్, బెదిరింపుల కేసులతో పాటు గన్నవరం నియోజకవర్గంలో ఇసుక, గ్రావెల్స్ అక్రమ తవ్వకాలపై కూడా కేసులు నమోదయ్యాయి. అదే సమయంలో గన్నవరం టీడీపీ కార్యాలయంపై జరిగిన దాడి కేసులోనూ వల్లభనేని వంశీ నిందితుడిగా ఉన్నారు. వీటికి తోడు భూ కబ్జాల ఆరోపణలపై కూడా వంశీపై అనేక కేసులు నమోదు కావడంతో ఒక దాంట్లో బెయిల్ వస్తే మరొక కేసు మెడకు చుట్టుకుంటుంది. ఫిబ్రవరి 13న... వైసీపీ అధికారంలో ఉండగా వల్లభనేని వంశీ వ్యవహరించిన తీరుపై ఆగ్రహంగా ఉన్న కూటమి ప్రభుత్వం వల్లభనేని వంశీని అరెస్ట్ చేస్తుందని ముందే తెలిసినప్పటికీ ఇలా వరస కేసులు వచ్చిపడతాయని ఊహించలేదు. సోషల్ మీడియాలో టీడీపీ క్యాడర్ ప్రభుత్వాన్ని నిలదీస్తుండటంతో ఇక ఫిబ్రవరి 13న పకడ్బందీగా కేసులు నమోదు చేసి అరెస్ట్ చేశారు. వల్లభనేని వంశీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి గన్నవరం నియోజకవర్గాన్ని వదిలేసి హైదరాబాద్ లోనే ఉంటున్నారు. అక్కడే మకాం వేశారు. అయితే పోలీసులు మాత్రం అన్నికోణాల్లో ఆలోచించి వరస కేసులు నమోదవుతుండటంతో ఇప్పట్లో వల్లభనేని వంశీ బయటకు వచ్చే అవకాశం కనిపించడం లేదు. తాను వేసిన సింగిల్ బ్యారక్ కాదని, అందరిలోనూ కలిపి ఉంచాలని, బయట నుంచి ఆహారాన్ని తెప్పించుకునేందుకు అవకాశం ఇవ్వాలని వల్లభనేని వంశీ గతంలో న్యాయస్థానాన్నిఆశ్రయించారు. అదే సమయంలో మిగిలిన ఖైదీలతో పాటు తనను ఉంచాలని కూడా కోరారు. తనకు ప్రాణభయం ఉందని కూడా వల్లభనేని వంశీ చెప్పారు. అయితే వరసగా కేసులు నమోదవుతుండటం, ఒక కేసులో బెయిల్ వచ్చినా మరొక కేసులో అరెస్ట్ చేయడానికి పోలీసులు అన్నీ సిద్ధం చేస్తున్నారు. అందుకే వల్లభనేని వంశీ ఇప్పట్లో బయటకు వచ్చేందుకు ఛాన్స్ లేదు. ఇంకా బెజవాడలోని మండుటెండలకు మరికొద్ది కాలం జైలులోనే ఉండి పోవాల్సి పరిస్థితులు ఉన్నాయంటున్నారు.


కేడర్ లోనూ నిరుత్సాహం

గత ఏడాది జరిగిన అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో ఘోరంగా పరాజయం పాలైన వైసీపీని చాలా మంది వదిలేశారు. కీలక రెడ్డి నాయకుల నుంచి అనేక మంది బీసీల వరకు.. కూడా పార్టీకి దూరమయ్యారు. ఈ క్రమంలో ఇప్పుడు కీలకమైన కార్యకర్తల వంతు వచ్చింది. ఏ పార్టీకైనా.. నాయకులతోపాటు.. కార్యకర్తలు చాలా కీలకం. నాయకులు జంప్ చేస్తారు..కానీ.. కార్యకర్తలు మాత్రం ఎంతో కొంత అంకిత భావంతో పార్టీలను అంటిపెట్టుకుని ఉంటారు. ఎన్నికల సమయంలోనూ..వారే కీలకం.ఈ విషయాన్ని గుర్తించే.. దాదాపు అన్ని పార్టీలూ..కార్యకర్తలే తమకు బలమని.. కార్యకర్తలకు ప్రాధాన్యం ఇస్తామని చెబుతాయి. కార్యకర్తల సెంట్రిక్‌గా అనేక కార్యక్రమాలు కూడా చేపడతాయి.

## జీవో నెం.35తో పంచాయతీరాజ్ ఉద్యోగులకు తీవ్ర అన్యాయం

### పంచాయతీరాజ్ ఉద్యోగుల నిరసన

వాకాడు, స్వర్ణసాగరం ఏప్రిల్ 25



ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన జీ.వో నెం.35తో పంచాయతీ రాజ్ ఉద్యోగుల పదోన్నతిలో తీవ్ర అన్యాయం జరుగుతుందని వాకాడు ఎంపీడీవో, పంచాయతీరాజ్ పరిపాలన అధికారుల సంఘం ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట సిబ్బందితో కలిసి నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. జీవో నెంబర్ 35ను వెంట నే సవరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పంచాయతీ రాజ్ డిపార్ట్మెంట్ సెక్రటేరియట్ స్టాఫ్‌కు 65% పదోన్నతులు కల్పించి, పరిపాలనా అధికా రులకు కేవలం 34% మాత్రమే కల్పించి వారికి అన్యాయం చేయడం జరిగింది అని దీనివలన అనేకమంది పదోన్నతులు లేక క్రింది స్థాయి మినిస్ట్రీరియల్ స్టాఫ్ గా ఉన్నవారి కి ఉన్న పదవుల్లోనే ఉద్యోగ విరమణ చేయాల్సిన పరిస్థితి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం పునరాలోచించి జీవోను సవరించాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు

స్వర్ణసాగరం




తిరుపతి

చిత్తూరు నెల్లూరు అనంతపురం

విలేకరులు కావలెను

సంప్రదించండి : 9440352036


# మలేరియా రహిత సమాజం

కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రిల్ 25

మలేరియా రహిత సామాజంగా తీర్చి దిద్దేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కనిగిరి మున్సిపల్ అబ్దుల్ గఫార్ డిప్యుటీ డిఎంహెచ్వో డాక్టర్ సృజన అన్నారు.శుక్రవారం జాతీయ మలేరియా దినోత్సవం సందర్భంగా జిల్లా మలేరియా అధికారి మధుసూదన్ రావు ఆదేశాలు ప్రకారము కనిగిరి పట్టణంలో జాతీయ మలేరియా దినోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా చూడవలనని అవగాహన తెలియపరిచారు.ఆడ అనా ఫిలిస్ దోమ కుట్టడం ద్వారా ఒకరి నుండి మరొకరికి ఈ వ్యాధికారక పరాన జీవి ప్లాస్మోడియం ద్వారా వ్యాప్తి చెందుతుందని చలి మరియు వణుకుతో కూడిన జ్వరము సరియైన వ్యాధి నిర్ధారణ చికిత్స లేకపోతే నెలలు తరబడి బాధిస్తుంది దోమ కుట్టిన నుండి 8 నుండి 12 రోజుల లోగా వ్యాధి లక్షణాలు బయటపడతాయన్నారు.సరైన సమయంలో రక్త పరీక్షలు చేయించుకొని తగు జాగ్రత్తలు తీసుకోనవలెను. మరియు చిన్నపిల్లలు గర్భవతులకు ఈ వ్యాధి ప్రమాదకరమైనది అని తెలియ పరిచినారు దోమలు వ్యాప్తి చెందకుండా ఇంటి మురికి కాలువలలో చెత్తాచెదారం వేయకూడదు మురుగునీరు ఎప్పుడు పారునట్లు చూడాలి. నీరు నిల్వ ఉన్నచోట దోమల ఉత్పత్తి జరుగును అని తెలియపరిచినారు. ఈ ర్యాలీ కార్యక్రమం నందు మలేరియా సబ్ యూనిట్ అధికారి రామాంజనేయులు, DPMO. ప్రసాద్ రెడ్డి మరియు గుడ్ హెల్త్ ఫౌండర్ చైర్మన్ ప్రవీణ్ కుమార్ మరియు రమేష్ బాబు అర్బన్ హెల్త్ సెంటర్ సూపర్వైజర్ ఉమామహేశ్వరరావు మరియు ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.




# సమస్యల పరిష్కారమే ప్రజావేదిక




ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి

కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రిల్ 25

కనిగిరి నియోజకవర్గంలోని ప్రజల సమస్యల పరిష్కారం కోసమే ప్రజా వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కనిగిరి శాసన సభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి అన్నారు. కనిగిరి లోని అమరావతి గ్రౌండ్ నందు శుక్రవారం ప్రజా వేదిక కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి నిర్వచించి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.అధికారులు ప్రజలు సమర్పించిన అర్జీలు పై స్పందించి ప్రజల సమస్యలను పరిష్కరించాలని నియోజకవర్గంలోని 6 మండలాల అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఆరు మండలాల వివిధ శాఖల అధికారులు ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జయభారత్ హాస్పిటల్ కు పది లక్షలు విరాళం.



నెల్లూరు స్వర్ణ సాగరం ఏప్రిల్ 25

హైదరాబాద్ డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్ అధినేత జీవి ప్రసాద్ రెడ్డి హాస్పిటల్ కంటి విభాగం కు పది లక్షలు విలువ చేచే యాగ్ లేజర్ మెషిన్ ను బహూకరించడం జరిగింది. ఈ మెషిన్ ను ట్రస్ట్ జనరల్ సెక్రటరీ హరికుమార్ రెడ్డి పూజ చేచి ప్రాంభించారు. వారు మాట్లాడుతూ హాస్పిటల్ ద్వారా ఉచితంగా కంటి ఆపరేషన్స్ చేస్తున్నామని తెలిపారు. గతం లో కూడా ప్రసాద్ రెడ్డి ఈ విభాగం కు సహాయం చేసారని తెలిపారు. ఈ సందర్భంగా దాత కు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. డాక్టర్ శ్రీలక్ష్మి మాట్లాడుతూ ఈ మెషిన్ వలన కంటి ఆపరేషన్ తరువాత వచ్చే పొరలను లేజర్ తో తొలిగించవచ్చును అని పేదలకు బాగా ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ విరాళం ఇప్పించడం లో సహకరించిన తుంగ శివ ప్రసాద్ రెడ్డి, జేపీ జైన్ కు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. సంస్థ ఉపాధ్యక్షులు బాలు సుబ్బారావు, కోశాధికారి గుర్రం సుధాకర్, ఆర్ ఎస్ ఎస్ నాయకులు బయ్యా వాసు, జనరల్ మేనేజర్ గురుప్రసాద్ పాల్గొన్నారు.

# జమ్మూ కాశ్మీర్ లోని పహాల్గంలో ఉన్మాదపు చర్యకు నిరసనగా మానవహారం



పిరికిపంద చర్యగా ఖండించిన జనసేన నేత సురేష్ నాయుడు

వెంకటాచలం స్వర్ణ సాగరం ఏప్రిల్ 25

జనసేన పార్టీ అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల .సూచనల మేరకుసర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బొబేపల్లి సురేష్ నాయుడు ఆధ్వర్యంలో మానవహారాన్ని నిర్వహించడం జరిగింది.చఉన్మాదపు ఉగ్రవాదులు పై ఉక్కు పాదం మోపాలని ముక్తకంఠంతో భారతీయులందరూ కూడా ఒకే నినాదంతో భారత్ మాతాకీ జై అంటూ కదం తొక్కి అడుగులు ముందుకు వేయడం జరిగింది..చఉగ్రవాదల్ని ప్రోత్సహించిన పాకిస్తాన్ కి భారతీయ సైన్యం చుక్కలు చూపిస్తుంది. ఎవరిని కూడా వదిలిపెట్టే ప్రసక్తే లేదు. ఈకార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ గుమ్మినేని వాణి భవాని నాయుడు, సందూరి శ్రీహరి,నరుకూరు జనసేన నాయకులు నాశన గణేష్ గౌడ్ తిరకాల రాజశేఖర్ నాసిన మోహన్ పుట్ట రాకేష్ జాన వాసు టిడిపి నాయకులు ఎంపీటీసీ కొనతం రఘుబాబు నరకూరు ఇంచార్జ్ ఆర్కేటి వెంకటేశ్వర్లు బిజెపి నాయకులు సీనియర్ నాయకులు బిజెపి అన్నం శ్రీనివాసులు తుళ్లూరు జనార్ధన్ సమంత రెడ్డి నాసిన దిలీప్ తదితరులు పాల్గొనారు.

# వైభవంగా ప్రదోషకాల పూజ

కాణిపాకం ఏప్రిల్ 25 స్వర్ణ సాగరం



వైభవంగా ప్రదోషకాల పూజ. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానం అనుబంధ దేవాలయమైన శ్రీ మణికంఠేశ్వర స్వామి వారి ఆలయము నందు ఈరోజు సాయంత్రం ప్రదోషకాల పూజ సందర్భంగా వైభవంగా స్వామివారి మూలవిరాట్ మరియు నందీశ్వరుడు ప్రత్యేక అభిషేకం, మరియు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈ.వో శ్రీ పెంచల కిషోర్ , సూపర్డెంట్ కోదండపాణి, వాసు, ఐరాల ఎమ్మార్వో మహేష్ కుమార్, కాణిపాకం ఎస్.ఐ ధరణిధర, అర్చకులు, వేద పండితులు, తదితరులు పాల్గొన్నారు.

# నాయకుడిగా కాకుండా ప్రజల మిత్రుడిగా సమస్యల్ని వింటూ వాటికి నిజమైన పరిష్కారం చూపించాలనేదే నా ధ్యేయం

## ప్రతి విన్నపం పట్ల నిబద్ధత చూపుతూ ప్రజల నమ్మకానికి న్యాయం చేస్తున్నాం

## గ్రీవెన్స్ డే లో పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ వెల్లడి

ఐరాల, ఏప్రిల్ 25 స్వర్ణ సాగరం

ఐరాల,పూతలపట్టు నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కార వేదికగా నిర్వహించే గ్రీవెన్స్ డే కార్యక్రమానికి ప్రజల నుండి విశేష ఆదరణ లభిస్తుంది. శుక్రవారం చితూరులోని లక్ష్మీనగర్ కాలనీలోని పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల సమస్యలను నేరుగా విని సత్వర పరిష్కారం కోసం చర్యలు చేపట్టారు. పూతలపట్టు నియోజకవర్గంలోని పలు గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ప్రతి ఫిర్యాదుదారుడి సమస్యను ఓపికగా విని వారి వద్ద నుండి విన్నతిలు స్వీకరించారు. మొత్తం 54 ఫిర్యాదులు రాగా, వీటిలో కొన్నింటిని అక్కడికక్కడే పరిష్కరించగా మరికొన్ని సంబంధిత అధికారులను బదలాయించి వాటిని సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఇందులో భూ సంబంధిత సమస్యలే అధికంగా ఎమ్మెల్యే దృష్టికి ప్రజలు తీసుకొచ్చారు. ఈ సందర్భంగా పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ మాట్లాడుతూ ప్రజా నాయకుడిగా కాకుండా, ప్రజలకు ఒక మిత్రుడిగా వారి సమస్యలను వింటూ వాటికి పరిష్కారం చూపించాలనే నా ధ్యేయంగా పని చేస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్క ఫిర్యాదు దారుడి సమస్యను స్వయంగా విని వారి విన్నపాన్ని కుణ్ణంగా పరిశీలించి వారికి తగిన న్యాయం చూపిస్తున్నట్లు తెలిపారు, ప్రతి విన్నపం పట్ల నిబద్ధత చూపుతూ ప్రజల సమస్యల పరిష్కరించాలని అధికారులకు ఆదేశించడం జరిగిందన్నారు. అధికంగా భూ సంబంధిత సమస్యలను తన దృష్టికి తీసుకొస్తున్నారని, వాటిని సంబంధిత అధికారులకు తెలియజేస్తూ వాటిని వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఏ సమస్య ఐనా ప్రజలు ధైర్యంగా తన దృష్టికి తీసుకురావచ్చని, ప్రతి వారం జరిగే గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని పూతలపట్టు నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పూతలపట్టు నియోజకవర్గం ప్రజాప్రతి నిధులు, ప్రభుత్వ అధికారులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# పైపల్లె గ్రామంలో దొంగతనానికి గురైన ట్రాక్టర్


స్వర్ణసాగరం తవణంపల్లె మండలం ఏప్రిల్-25




తవణంపల్లి మండలం పై పల్లి గ్రామానికి చెందిన హేమంత్ కుమార్ అని అతను సొంత పనుల నిమిత్తం రెండు సంవత్సరాల క్రితం ఒక ట్రాక్టర్ కొన్నాడు, సదరూ టాక్టర్ ని వ్యవసాయ పనులకు ఉపయోగించుకుంటూ ఉండేవాడు 16/04/2024 వ తేదీన సాయంత్రం సుమారు 6 గంటలకు పొలం పనులు ముగించుకొని తన పొలం వద్ద ఉన్న షెడ్డులో పెట్టి ఇంటికి వెళ్ళాడు, తర్వాత మరుసటి రోజు వచ్చి చూడగాట్రాక్టర్ కనిపించలేదు. దానితో చుట్టుపక్కల వెతికి దొరక్క పోయేసరికి, ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు ట్రాక్టర్ ను దొంగలించుకుని వెళ్ళినట్టు గుర్తించి, ఈరోజు పోలీస్ స్టేషన్ కి వచ్చి ఫిర్యాదు ఇవ్వడం జరిగింది అని తవణంపల్లె ఎస్సై చిరంజీవి తెలిపారు. దానితో తవణంపల్లి పోలీసు వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# పూతలపట్టు నియోజకవర్గం లోని సమస్యలపై ముఖ్యమంత్రి వివరించిన టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్






స్వర్ణసాగరం తవణంపల్లె మండలం ఏప్రిల్-25

పూతలపట్టు నియోజకవర్గంలోని ఐదు మండలాల్లోనీ సమస్యలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారం కొరకు సహాయ సహకారాలు అందించాల్సిందిగా కోరినట్లు టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ వివరించారు. పూతలపట్టు నియోజకవర్గం లోని తవణంపల్లె, బంగారుపాళ్యం, ఐరాల, పుతలపట్టు, యాదమరి మండలాలలో పనిచేయకుండా మూలన పడి ఉన్న వాటర్ ప్లాంట్ లను అన్ని మరమ్మత్తు చేయించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కి విన్నవించారు. అలాగే ఎంజిఎన్ఆర్ఇజిఎస్ బిల్లులను తక్షణమే మంజూరు చేయాలని, గోకులం షెడ్ల సబ్సిడీలు విడుదల చేయాలని, చిత్తూరు జిల్లాకు కేటాయించిన ఎస్సీ కార్పొరేషన్ యూనిట్ల సంఖ్యను పెంచాలని విజ్ఞప్తి చేశాను అని తెలిపారు. అలాగే పై సమస్యల పరిష్కారం కొరకు ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

# అత్యంత మార్కులు సాధించిన లస్యశ్రీ నీ అభినందించిన స్ప్రింగ్ డెల్ ప్రిన్సిపల్ అనురాధ



ఐరాల ,ఏప్రిల్ 25 స్వర్ణ సాగరం

తిరుమల లస్యశ్రీ నీ అభినందించిన స్ప్రింగ్ డెల్ ప్రిన్సిపల్ అనురాధ. ఐరాల మండలం వే దగిరి వారి పల్లి, పంచాయతీ చుక్కవారి పల్లి కు చెందిన తిరుమల రమేష్, తిరుమల శిరీష వారి కుమార్తె లస్యశ్రీ నీ అభినందించిన స్ప్రింగ్ డెల్ ప్రిన్సిపల్ అనురాధ,600 మార్కులకు గాను 590 మార్కులు సాధించిన లస్యశ్రీ ని ప్రిన్సిపల్, జిల్లాలో మరియు నియోజకవర్గంలో పలువురు అభినందించి ఆశీర్వదించారు. అంతేకాకుండా పలువురు లస్యశ్రీ మరిన్ని పెద్ద చదువులు చదివి పుట్టిన ఊరికి చదువు చెప్పిన ఉపాధ్యాయులకి కన్న తల్లిదండ్రులకి మంచి పేరు తేవాలని అభినందనలతో కంగ్రాట్స్ చెప్పారు.

ప్రాకారం - సామాన్యుల బలం
స్వర్ణసాగరం
RNI No : APTEL/2020/15905
జాతీయ తెలుగు దినపత్రిక



## రాష్ట్రస్థాయి స్పెషల్ ఒలంపిక్స్ క్రీడల్లో సత్తా చాటిన తోటపల్లి గూడూరు విద్యార్థులు

తోటపల్లి గూడూరు స్వర్ణసాగరం ఏప్రిల్ 25



రాష్ట్రస్థాయిలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు జరిగిన స్పెషల్ ఒలంపిక్ భారత్ 2025 –26 పోటీలలో తోటపల్లి గూడూరు జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు సిల్వర్ మరియు బ్రాంజ్ మెడల్ సాధించారు. స్పెషల్ ఒలంపిక్ భారత్ ఆధ్వర్యంలో నూజివీడు ఆగిరిపల్లి లో గల హీల్ పారడైస్ స్కూల్ నందు ఈనెల 21 నుండి 23 వరకు జరిగిన క్రీడా పోటీలలో తోటపల్లి గూడూరు జిల్లా పరిషత్ హై స్కూల్ లో 8వ తరగతి చదువుతున్న ఎన్ శరత్ కుమార్ లోయర్ ఎబిలిటీ 100 మీటర్ల పరుగు పందెం లో రాష్ట్రస్థాయిలో సిల్వర్ మెడలు సాధించి రాష్ట్ర సమగ్ర శిక్ష ఏ ఎస్ పి డి రవీందర్ రెడ్డి చేతుల మీదుగా సిల్వర్ మెడల్ అందుకున్నాడు. అదే పాఠశాల లో ఏడవ తరగతి చదువుతున్న వి మోహన్ శివరాం బ్రాంజ్ మెడలను కైవసం చేసుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ కమిషనర్ విజయరామరాజు ఐఏఎస్ చేతుల మీదగా బ్రాంజ్ మెడల్ ని అందుకున్నాడు. ఈ సందర్భంగా విద్యార్థిని పాఠశాల ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయేతర సిబ్బంది అభినందించారు

## దోమల వ్యాప్తితో మలేరియా వ్యాపిస్తుంది....



పెద్దపరియ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి వినీషా

స్వర్ణసాగరం ఓజిలి ఏప్రిల్ 25:

దోమల వ్యాప్తిని అరికడితే మలేరియా నివారించవచ్చు పెద్దపరియ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి వినీషా అన్నారు. మండలంలోని పెద్దపరియ ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ప్రపంచ మలేరియా దినోత్సవ సందర్భంగా వైద్య సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిణి వినీషా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాలు పరిశుభ్రతను పాటించి వ్యాధులను నివారించ వచ్చునని తెలిపారు. ఇల్లు, కార్యాలయాలు, హోటల్ తదితర వాటిలో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఇళ్ల పరిసరాలలో కొబ్బరి చిప్పలు, పాత టైర్లు, పగిలిన ప్లాస్టిక్ వస్తువులలో నీరు ఉండకుండా వాటిని బోర్లించి ఉండాలన్నారు. మురికి కాలువల్లో నీరు నిల్వ ఉండి దోమలు వృద్ధి చెంది మలేరియా వ్యాధిని వ్యాపిస్తాయన్నారు. మురికి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ కిరోసిన్ వంటి చల్లుతూ ఉండాలన్నారు. దోమలు వ్యాప్తి ఎందుకు దోమ తెరలను వాడాలని చెప్పారు. మలేరియా వ్యాధి గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ చలపతి, హెల్త్ సూపర్వైజర్ కృష్ణవేణి, హెల్త్ అసిస్టెంట్లు కన్నా వెంకట రమణయ్య రమణయ్య, ప్రభాకర్ పాల్గొన్నారు.

## అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశము ఆహ్వాన పత్రిక



మడకశిర స్వర్ణ సాగరం ఏప్రిల్ 25

అమరాపురం రోడ్ లో ఉండు ఏ వి ఆర్ ఫంక్షన్ హాల్ నందు నందు జరిగిన ఏపీ వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశంకు అధ్యక్షులుగా ఆనందంగారెడ్డి ఏ శ్రీనివాసులు,రేకులకుంట హనుమంతరాయుడు మరియు అన్ని రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలత పాటు వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర అధ్యక్షులు బి నారాయణ ఉపాధ్యక్షుడు కేవీ రమణ జిల్లా అధ్యక్షులు గంటల నారాయణరెడ్డి పాల్గొనడం జరుగుతుంది. ప్రధాన అంశంగా రాయలసీమ ప్రాంతం తో పాటు నెల్లూరు ప్రకాశం శ్రీకాకుళం లాంటి ప్రాంతాల్లో కూడా చాలా మండలాల్లో గ్రామీణ ప్రాంతాల్లో త్రాగునీటి సమస్యను కూడా పరిష్కరించలేని పరిస్థితి ఆంధ్ర ప్రదేశ్ లో ఉంది ప్రభుత్వాలు యొక్క పనితీరు ఏపీ అంటే అమరావతి పోలవరం హైవే రోడ్స్ వీటి చుట్టూ తిప్పుతూ రాష్ట్ర ప్రజల్ని మోసగిస్తున్నటువంటి ప్రభుత్వాలు స్పందించే విధంగా ఒత్తిడి తీసుకురావాలని అందుకుసంబంధించి అన్ని ప్రాంతాలలో ప్రజలు రైతులు కూడగట్టి పెద్ద ఎత్తున ఉద్యమ రూపం దాల్చాలని పాల్గొన్న నాయకులు మాట్లాడటం జరుగుతుంది. ఇందులో ప్రధానంగా పూర్తిగా వెనుకబడిన ప్రాంతం రాయలసీమ కాబట్టి రాయలసీమలో ఉన్న ప్రాజెక్టు అన్ని పూర్తి చేసే విధంగా బడ్జెట్లో కేటాయించాలని కేటాయింపు తో పాటు ఆ బడ్జెట్ విడుదల చేసి ప్రాజెక్టు పనులను ప్రారంభించాలని ప్రాజెక్టులతో పాటు పిల్ల కాలువలు పొలాల పంటలకు కాలువలు ఏర్పాటు చేయాలని ప్రధాన అంశంగా చర్చించటం జరిగింది. వీటితోపాటు హంద్రీనీవా కాలువ వెడల్పు చేయాలని ఈ ప్రాంతంలో రిజర్వులు ఏర్పాటు చేయాలని వంద టీఎంసీలు నీళ్లు ఈ ప్రాంతాలకు వచ్చే విధంగా పోరాడాలని సమావేశంలో నాయకులందరూ మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన పత్రికలను టీవీఎస్ మంజునాథ్ చేతుల మీదుగా విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ శ్రీనివాసులు నాయకులు రేకులకుంట హనుమంత రాయుడు, వసీం బేగ్,అంజలి, చౌడరెడ్డి,టి చందు తదితరులు పాల్గొని విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయమని కోరడమైనది.

## ప్రపంచ మలేరియా దినోత్సవం పై ర్యాలీ

పూతలపట్టు స్వర్ణసాగరం ఏప్రిల్ 25



స్థానిక పూతలపట్టు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈరోజు శుక్రవారం ఉదయం శ్రీనివాస్ మూర్తి కమ్యూనిటీ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్ గెజిటెడ్ గారి ఆధ్వర్యంలో ర్యాలీ మరియు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్ శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ గ్రామాల్లో పరిశుభ్రత పాటించాలన్నారు పరిశుభ్రత పాటించినట్లయితే మలేరియా వ్యాధుల నుండి దూరమవుతుందన్నారు ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు, పీహెచ్ సి స్టాఫ్ అందరూ పాల్గొన్నారు. ప్రజలకు మలేరియా జ్వరం గురించి కరపత్రాలు పంచిపెట్టారు. తదుపరి ప్రతిజ్ఞ చేశారు.

## ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమం ప్రారంభించిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి.

మడకశిర స్వర్ణ సాగరం ఏప్రిల్ 25



మహిళల అభివృద్ధి విషయంలో కానీ మహిళల రక్షణ విషయంలో కానీ చిత్త శుద్ధి ఉన్న ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు. మడకశిర శాసనసభ్యులు టిటిడి పాలకమండలి సభ్యులు ఎంఎస్ రాజు . మరియు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మడకశిర తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి. కట్టెల పొయ్యితో వంటలు చేసే అక్కచెల్లెళ్ల కష్టాలను చూసి దీపం పథకం ద్వారా దేశంలోనే మొట్ట మొదటిసారిగా ఉచిత సిలిండర్ పంపిణీ చేసిన ఏకైక నాయకులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. రాష్ట్రంలోమహిళల అభివృద్ధి కోసం డ్వాక్రా సంఘాల సృష్టికర్త గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. మడకశిర నియోజకవర్గంలో ఉన్న మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్ల శిక్షణ తరగతులు నిర్వహించి రెండు వేల కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమం. మడకశిర పట్టణం శ్రీ శక్తి భవనం నందు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమం ప్రారంభించ ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి. మడకశిర పట్టణం ఆర్ అండ్ బి విశ్రాంతి భవనం నందు ఉచిత కుట్టుమిషన్ శిక్షణ కార్యక్రమం లో పాల్గొని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాట్లాడుతూ మడకశిర నియోజకవర్గం కర్ణాటక రాష్ట్ర సరిహద్దులో ఉన్న వెనుకబడిన ప్రాంతం గతంలో కానీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కర్ణాటక సరిహద్దులో ఉన్న ప్రజలకు కూడా మడకశిర ప్రాంతంలో వచ్చి పనులు చేసుకునే విధంగా పరిశ్రమలు రాబోతున్నాయని చెప్పుకోవచ్చు.సోలార్ హబ్ గా, మరియు పారిశ్రామిక వాడగా, రూపుదిద్దుకుంటుంది. గత పాలకుల అసమర్థత వల్ల మడకశిర ప్రాంతం వెనకబడిందే తప్ప ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో అన్ని విధాలుగా మడకశిర నియోజకవర్గంలో గార్మెంట్స్, సోలార్ పార్క్, మందు గుండ్ల తయారీ కేంద్రం, వక్క మార్కెట్ , మొదలగు పరిశ్రమలను ఏర్పాటుచేసి కరువుతో వలసలు వెళుతున్న కుటుంబాలకు భరోసా నింపి నిరుద్యోగ యువతీ యువకులకు స్థానికంగానే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురుబ కార్పొరేషన్ చైర్మన్ మడకశిర అబ్జర్వర్ దేవేంద్రప్ప, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మండల కన్వీనర్లు, జడ్పిటిసి సభ్యులు, కౌన్సిలర్లు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## చరిత్రలో కనీ విని ఎరుగని రీతిలో మడకశిరకు భారీ ప్రాజెక్టులు.. మడకశిర ప్రజల అదృష్టం

మడకశిర స్వర్ణ సాగరం ఏప్రిల్ 25

ముఖ్యమంత్రికి, విద్యుత్ శాఖ మంత్రికి మడకశిర ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే ఎంఎస్ రాజు

రూ.15వేల కోట్లతో అతిపెద్ద సోలార్ విద్యుత్ ప్రాజెక్ట్.. మారనున్న మడకశిర నియోజకవర్గ రూపురేఖలు

మడకశిరలో అతిపెద్ద సోలార్ ప్రాజెక్టు ఏర్పాటుకు రూ.7500 కోట్లతో జీవో విడుదల . మడకశిర నియోజకవర్గంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీకి కట్టుబడి భారీ పరిశ్రమలు తీసుకువచ్చి వలసలు నివారించేందుకు కృషి చేస్తామని తెలిపేందుకు అతి పెద్ద సోలార్ ప్రాజెక్టు మడకశిరకు రావడమే నిదర్శనమని ఎమ్మెల్యే ఎంఎస్ రాజు తెలిపారు. మడకశిరలో శుక్రవారం ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి, తెదేపా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 39ని చూపిస్తూ విలేకరులతో మాట్లాడారు. మడకశిర నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తొలిసారిగా అతిపెద్ద సోలార్ ప్రాజెక్టు ఏర్పాటుకు రూ.7500 కోట్లతో జీవో విడుదల చేయడం మడకశిర ప్రజల అదృష్టంగా భావిస్తున్నాం. మడకశిర మండలం హరేసముద్రం వైబిహళ్లి బుళ్ళసముద్రం మనూరు కల్లుమర్రి పంచాయతీలోని గ్రామాల్లో దాదాపు 10వేల ఎకరాల్లో సోలార్ ప్రాజెక్టు ఏర్పాటు చేయడంతో 7500 ఉద్యోగాలు కల్పిస్తున్నాము. దీనివల్ల 220 కెవి విద్యుత్ సబ్స్టేషన్లు అధికంగా రావడం, అనుబంధ పరిశ్రమలు రావడం ద్వారా కూడా మరో వెయ్యి మందికి ఉపాధి కల్పించే అవకాశం వస్తుంది. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం నవయుగ కంపెనీకి మడకశిర గ్రామీణం జీవో ఇవ్వడం జరిగింది. దీంతోపాటు గుడిబండ ప్రాంతంలో కూడా 2000 మెగావాట్లకు సంబంధించి టాటా కంపెనీ వారు సోలార్ పార్కు ఇప్పటికే భూములు పరిశీలించారు. మరో 10 రోజుల్లో వారికి కూడా మరో రూ.7500 కోట్లతో జీవో విడుదల చేసేందుకు చర్యలు తీసుకున్నాము. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక అతిపెద్ద సోలార్ ప్రాజెక్టుకు నిధులు కేటాయిస్తూ జీవో ఇవ్వడం మడకసిరకే దక్కింది. పక్కనే ఉన్న కర్ణాటక సరిహద్దు పావుగడ వద్ద తిరుమణిలో ఎకరాకు రూ.21వేలు మాత్రమే కర్ణాటక ప్రభుత్వం ఇస్తోంది. అయితే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించి ప్రతి రైతుకు ఎకరాకు రూ.31వేలు ఇచ్చే విధంగా జీవో ఇచ్చారు. ముఖ్యమంత్రి మడకశిర పర్యటనకు వచ్చినప్పుడు ఆయన దృష్టికి తీసుకెళ్లి వినతిపత్రం ఇవ్వగా సోలార్ ప్రాజెక్టు ఏర్పాటుకు నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. మాటకు కట్టుబడి జీవో విడుదల చేయడం పట్ల ముఖ్యమంత్రికి, విద్యుత్ శాఖ మంత్రికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. కర్ణాటక రాజధాని బెంగళూరుకు ఈ నియోజకవర్గ నుంచి దాదాపు 40 వేలమంది వలస కూలీలుగా వెళుతున్నట్లు తేలింది. తిరిగి మన ప్రాంతానికి వచ్చి ఉద్యోగాలు చేసుకుని అవకాశం పుష్కలంగా ఉంటుందని హామీ ఇస్తున్నామన్నారు. సోలార్ ప్రాజెక్టుతో పాటు డిఫెన్స్ సంబంధించి పరిశ్రమ కూడా శంకుస్థాపన చేయబోతున్నాము. త్వరలో మడకశిరలో ఇండియన్ డిజైన్స్ గార్మెంట్ పరిశ్రమ ప్రారంభించి 3000 మందికి ఉపాధి కల్పించబోతున్నామని గర్వంగా చెబుతున్నాము. మడకశిర నియోజకవర్గ ని నోచుకోని వారు, రాజకీయమే జీవనోపాధిగా బ్రతుకుతున్న వారు ఏదైనా చెబితే నమ్మవద్దని రైతులు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము.



## పేదల గుడిసెలను అక్రమంగా కూల్చి వేయడం ఆటవిక చర్య బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి..



పీవీ శేషయ్య

కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రిల్ 25

కనిగిరి మండలం ఈదలవాగు వద్ద ప్రభుత్వ స్థలములో గుడిసెలు వేసుకొని నివసిస్తున్న పాముల కులానికి చెందిన నిరుపేదల ఇండ్లను కూల్చివేయడం ఆటవిక చర్య అని, సిపిఎం జిల్లా నాయకులు పివి శేషయ్య అన్నారు. హాజీపురం రెవెన్యూ సర్వేనెంబర్ 539 ప్రభుత్వ భూమిలో గత 25 ఎండ్లుగా గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న పాముల కులానికి చెందిన నిరుపేదల యిండ్లను రియల్ ఎస్టేట్ వ్యాపారులు కూల్చివేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఈ చర్యకు బాధ్యులైన వ్యక్తులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ అధికారులను కోరుచున్నాము. ఇటీవల కాలంలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్రభుత్వ భూములను యధేచ్ఛగా ఆక్రమించి, వెంచర్లు అక్రమ వెంచర్లు వేస్తున్నా ప్రభుత్వ యంత్రాంగం గుడ్లప్పగిచ్చి చూస్తుందే తప్ప వారిపై ఎటువంటి చర్యలు లేకపోవడంతో రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఇష్టరాజ్యంగా వ్యవహరిస్తున్నారు.ప్రభుత్వ భూములను అక్రమంగా కాజేయడంతో పాటు, ప్లాట్లను కొనుగోలు చేసిన లబ్ధిదారులు పెద్ద ఎత్తున మోసపోతున్నారు.ప్రజలను మోసానికి గురికాకుండా కాపాడాల్సిన ప్రభుత్వ యంత్రాంగం చేష్టలుడిగి చూస్తున్నది.తక్షణమే 539 సర్వే నెంబర్లు పేదల గుడిసెలను కూల్చివేసిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలను తీసుకోవాలని సిపిఎం జిల్లా నాయకులు పివి శేషయ్య కోరుతున్నారు.

## వృత్తి పట్ల విధేయత అవసరం



పెళ్ళకూరు స్వర్ణసాగరం ఏప్రిల్ 25.

పోలీస్ శాఖలో వృత్తి పట్ల విధేయత అవసరమని తద్వారా సమాజంలో మంచి గుర్తింపు, గౌరవం లభిస్తుందని ఎస్ ఐ కే నాగరాజు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్ నుండి బదిలీపై వెళుతున్న ముగ్గురు కానిస్టేబుల్ లను ఘనంగా సన్మానించారు. రా మసుబ్బమ్మ, శ్రీనివాసులు ఓజిలి పోలీస్ స్టేషన్ కు, రామకృష్ణ చిల్లకూరు పోలీస్ స్టేషన్ కు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా ఎస్సై ఆధ్వర్యంలో స్థానిక సిబ్బంది శాలువాలతో సన్మానించి అభినందనలు తెలియజేశారు.ఎస్ఐ మాట్లాడుతూ గౌరవప్రదమైన పోలీస్ శాఖలో పని చేసే ప్రతి ఒక్కరూ విధులు పట్ల బాధ్యతగా వ్యవహరించాలని, తద్వారా సమాజంలో మంచి గౌరవం దొరుకుతుందన్నారు. ఏఎస్ఐ రాఘవయ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మండుటెండల నుండి జాగ్రత్తలు పాటించాలి



కె ఆర్ ట్రస్ట్ అధినేత వేలూరు కళ్యాణ్ రెడ్డి.

పెళ్లకూరు స్వర్ణసాగరం ఏప్రిల్ 25.





వేసవికాలం మండుటెండల నుండి రక్షణ పొందేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కె.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత వేలూరు కళ్యాణ్ రెడ్డి వెల్లడించారు. శుక్రవారం ఆయన శిరసనంబేడు గ్రామ సచివాలయంకు, పెళ్లకూరు పోలీస్ స్టేషన్ కు ఎయిర్ కూలర్లను వితరణగా అందజేశారు. వేసవి తాపం నుండి ఉపశమనం పొందేందుకు కె.ఆర్ ట్రస్టు ద్వారా తమ వంతు సాయం అందించినట్లు వివరించారు. గేదలు, గొర్రెలు, మేకలు తదితర మూగజీవాలను మేపే కాపరులు, వ్యవసాయ పొలంలో మండుటెండలో పనిచేసే కర్షకులు భగభగ మండే భానుడి ప్రతాపం నుండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, తాగునీరు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. దూర ప్రాంతాల నుంచి ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే అర్జీదారులకు అందుబాటులో మంచినీరు చలివేంద్రా ఏర్పాటు చేసుకునేలా ఆయా శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నాగరాజు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వ్యవసాయ రైతుల దగ్గర విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ల కోసం విద్యుత్ అధికారులు డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్య తప్పవు.

## మడకశిర ఎమ్మెల్యే ఎమ్ ఎస్ రాజు

మడకశిర స్వర్ణ సాగరం ఏప్రిల్ 25

మడకశిర చరిత్రలో ఎప్పుడూ లేనివిధంగా 300 ట్రాన్స్ ఫార్మర్ ల పంపిణీ కార్యక్రమం ప్రారంభించిన మడకశిర ఎమ్మెల్యే టీటీడీ పాలకమండలి సభ్యులు ఎమ్మెల్సీ రాజు, మరియు రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు మడకశిర తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి. మడకశిర పట్టణం విద్యుత్ సబ్ స్టేషన్ నందు మడకశిర నియోజకవర్గ వ్యవసాయరైతు లకు విధ్యుత్ ట్రాన్స్ ఫార్మర్లను ఎమ్మెల్యే ఎమ్ ఎస్ రాజు మరియు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా వ్యవసాయ రైతులకు సీనియారిటీ ప్రాతిపదికన ప్రతి ఒక్కరికి విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ పంపిణీ చేయడం జరుగుతుందని తెలియజేశారు. గతంలో వ్యవసాయం రైతులకు విద్యుత్ కనెక్షన్ కావాలి అన్న ట్రాన్స్ ఫార్మర్ కావాలన్నా గత పాలకులకు కప్పం కట్టవలసి ఉండేదని నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వంలో అలాంటి అలవాట్లు లేవని రైతుల దగ్గర డబ్బులు వసూలు చేస్తే అధికారులకు కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి మండల కన్వీనర్లు జడ్పిటిసి సభ్యులు మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి స్వామి వ్యవసాయ రైతులు కూటమి నాయకులు పాల్గొన్నారు.



# ఉద్యోగుల సంక్షేమం ప్రభుత్వ బాధ్యత



స్వర్ణ సాగరం-శ్రీకాళహస్తి

ప్రభుత్వ పథకాలు పూర్తి స్థాయిలో అమలు చేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయుల సంక్షేమం బాధ్యత ప్రభుత్వాలపై ఉందని ఎస్టీయూ రాష్ట్ర కార్యదర్శి, తిరుపతి జిల్లా ఇన్చార్జి ఆదినారాయణ రెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం శ్రీకాళహస్తి పట్టణంలోని బాలురు ఉన్నత పాఠశాలలో ఎస్టీయూ తిరుపతి జిల్లా శాఖ ప్రధమ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిలుగా ఆదినారాయణతో పాటు ఎస్టీయూ రాష్ట్ర ఉపాధ్యాయ వాణి సంపాదకులు గాజుల నాగేశ్వరరావు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గంటా మోహన్ హాజరై ప్రాథమిక విద్యా వ్యవస్థ పటిష్టంగా ఉండాలని అందుకు ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలను కొనసాగించాలన్నారు. ఉన్నత పాఠశాలల్లో 3,4,5 తరగతులను తొలగించమంటే, 1,2 తరగతులను నేడు విలీనం చేస్తున్నారు. దీని వల్ల గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పేద విద్యార్థులకు విద్యను దూరం చేయడమన్నారు. రమేష్ బాబు, జగన్నాథం, కఠారి మోహన్ రెడ్డి, మోహన్ రెడ్డి, గురుప్రసాద్, యువశ్రీ మురళి, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గుడిపాటిపల్లి ఎంపీటీసీకి ఉత్తమ అవార్డు

కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రిల్ 25



వెలిగండ్ల మండలం గుడిపాటిపల్లి పంచాయతీ ఉత్తమ ఎంపీటీసీగా పాప బత్తిని నాగేశ్వరరావు అవార్డు అందుకున్నారు. నాలుగేళ్లలో గ్రామాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంలో అందుబాటులో ఉన్న నాగేశ్వరావు కి జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా గురువారం అవార్డు పొందారు.ఈ సందర్భంగా పంచాయతీరాజ్ వ్యవస్థాపక జాతీయ ప్రధాన కార్యదర్శి వీరభద్రాచారి చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని ఆయనకు అందజేశారు.

# నిరుద్దోగులకు మహరిషి రాక్ ఫోర్ట్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు ఉద్యోగ అవకాశాలు






బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.ఏప్రిల్ 25

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల పరిధిలోని చెన్నై బెంగళూరు జాతీయ రహదారి శేషాపురం గ్రామం వద్ద గల మహరిషి రాక్ ఫోర్ట్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశం కల్పించబడునని చైర్మన్ జయశంకర్ తెలిపారు ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మౌనిక మీడియాతో మాట్లాడుతూ, ప్రీ ప్రైమరీ, ప్రైమరీ నుండి హై స్కూల్ వరకు అడ్మిషన్స్ జరుగుచున్నవని, ఈ 2025వ సంవత్సరం ఐఐటి మహరిషి స్కూల్ నందు ప్రవేశ పెడుతున్నట్లు తెలిపారు.ప్రైమరీ నందు సిబిఎస్ సిలబస్ చెప్పడం జరుగుతుందని, వెల్ క్వాలిఫైడ్ టీచర్స్ కోసం ఎవరైతే మొగ్గుచూపుతారో వారికి మే 1వ తారీకు 2 వ తారీకు లలో మూడు దశలలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని తెలిపారు.తదుపరి డెమో క్లాసెస్ చెప్పవలసి ఉంటుందనిఇంటర్వ్యూలో పాల్గొన్న తలచిన వారు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్ తీసుకురావాలని ప్రిన్సిపల్ మౌనిక తెలిపారు.స్కూల్ నందు ఖాళీగా ఉన్న పోస్టు వివరాలు.. ప్రీ ప్రైమరీ కి మదర్ టీచర్ కావాలని, ప్రైమరీకి ఇంగ్లీష్ తెలుగు ప్రైమరీకి ఇంగ్లీషు, తెలుగు, హిందీ, మ్యాథ్స్, ఇవిఎస్.. హై స్కూల్ నందు ఇంగ్లీష్, హిందీ, బయాలజీ ఫిజిక్స్, మ్యాథ్స్, కేర్ టేకర్, ట్రైనర్స్ పోస్టు ఖాళీగా ఉన్నవని తెలిపారు. సంప్రదించవలసిన వారి నెంబర్లు.9789196395, 7670959430.

# జాతీయ రహదారిలో 'మెగా' తిప్పలు

## సర్వీస్ రోడ్లలో లేని సూచిక బోర్డులు

## రోజూ నిత్య ప్రమాదాలు

స్వర్ణసాగరం -శ్రీకాళహస్తి

మదనపల్లి–నాయుడుపేట ఆరు లేన్ల జాతీయ రహదారి విస్తరణ పనులను పేరిట సుమారు రెండు వేల కోట్ల ప్రజా ధనాన్ని తన జేబులో వేసుకుంది మెగా సంస్థ. అయితే ఆ ప్రజల భద్రతను మాత్రం గాలికొదిలేసింది. రోడ్డు నిర్మించారే కానీ ఎక్కడా సూచిక బోర్డులు ఏర్పాటు చేయలేదు. ముఖ్యంగా సర్వీసు రోడ్లలో సూచిక బోర్డులు లేని కారణంగా నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. హైవేలో కంటే సర్వీసు రోడ్లలో ప్రమాదాలు అధికంగా జరుగుతుండటం గమనార్హం. పలు ప్రధాన గ్రామాల నుంచి జాతీయ రహదారిని కలిపే క్రమంలో మెగా సంస్థ సర్వీసు రోడ్లు నిర్మించింది. పలు చోట్ల అండర్ బ్రిడ్జ్ లను కూడా ఏర్పాటు చేసింది. అయితే బ్రిడ్జిలకు అటు వైపు.. ఇటు వైపు సర్వీసు రోడ్లు వేయడంతో ఏ వాహనం ఎటు వస్తుందో తెలియక రెప్ప పాటులో ప్రమాదాలు జరుగుతున్నాయి. తొట్టంబేడు మండలంలోని పెద్ద కన్నలి, పొయ్య, బసవయ్యపాలెం, శ్రీకాళహస్తి మండలంలోని ఊరందూరు అండర్ బ్రిడ్జి ల వద్ద ఇప్పటికే పలు ప్రమాదాలు చోటు చేసుకు న్నాయి. పలువురు దుర్మరణం చెందగా, ఇంకొందరు గాయాలపాలయ్యారు. ఈ నేపథ్యంలో శుక్రవారం కూడా బసవయ్య పాలెం అండర్ బ్రిడ్జి వద్ద రెండు ఆర్టీసీ బస్సులు ఢీ కొన్నాయి. అయితే అదృష్టవశాత్తు ప్రయాణీకులు స్వల్పగాయాలతో బయటపడ్డారు. తిరుపతి నుంచి విజయవాడకు వెళ్తున్న తిరుపతి డిపోకు చెందిన ఆర్టీసీ డిపో బస్సు, తిరుపతి నుంచి నెల్లూరు వెళ్తున్న గూడూరు డిపో బస్సు బసవయ్య పాలెం అండర్ బ్రిడ్జి కింద నుంచి ఒక బస్సు, పక్క నుంచి నుంచి ఇంకో బస్సు ఒక్కసారిగా సర్వీస్ రోడ్డులోకి వచ్చాయి. అయితే డ్రైవర్లు చాకచక్యంగా వ్యవహరించడంతో బస్సులు రెండు స్వల్పంగా ఢీకొని పక్కకు జరిగాయి. ఒక్కసారిగా కుదుపులకు లోనవడంతో బస్సులోని ప్రయాణికులు కొందరు స్వల్పంగా గాయపడ్డారు. అయితే ఎవరికి తీవ్ర గాయాలు కాకపోవడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. అయితే డ్రైవర్లు నీది తప్పు.. నీదే తప్పు అంటూ వాగ్వాదానికి దిగడంతో అర్థగంటసేపు వాహన రాకపోకలు స్తంభించిపోయాయి. చివరికి ఆర్టీసీ అధికారులు ఫోన్లో డ్రైవర్లకు సర్ది చెప్పడంతో బస్సులు తిరిగి బయలుదేరాయి. మెగా సంస్థ నిర్లక్ష్యం కారణంగా ఇలాంటి ప్రమాదాలు నిత్య కృత్యంలా మారాయని ప్రజలు మండిపడుతున్నారు. ప్రమాదకర ప్రదేశాల్లో సూచిక బోర్డులు, వేగ నియంత్రణకు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.






# ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ శాంతియుత ర్యాలీ



## ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి

కనిగిరి స్వర్ణసాగరం ఏప్రిల్ 25

పహాల్గం లో టూరిస్టులు పై పాకిస్థాన్ ఉగ్రవాదులు దాడిని ఖండిస్తూ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కనిగిరిలో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి శాంతి యుత ర్యాలీని బస్టాండ్ కూడలి వరకు ర్యాలీ చేసి అనంతరం మానవహారంచేపట్టాడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పొగాకు బోర్డు సందర్శం



## వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్

కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రిల్ 25

కనిగిరి వైయస్ఆర్ సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ శనివారం కనిగిరి పొగాకు కేంద్రాన్ని సందర్శించనున్నారని ఒక ప్రకటన తెలియజేసారు.ఈ సందర్భంగా పొగాకు వేలం జరుగుతున్న తీరును పరిశీలించి రైతులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకొని గిట్టుబాటు ధరల గురించి టుబాకో బోర్డు ప్రతినిధులతో చర్చిస్తారు.కావున రైతులు మరియు వైయస్ఆర్ సీపీ ప్రజా ప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు, అభిమానులు అందరూ పాల్గొనవలసినదిగా అయన తెలిపారు.

# లక్ష్మి నరసింహా వేణుగోపాల స్వామి క్షేత్రములో ఘనంగా గోమాత పూజ



స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా ఏప్రిల్ / 25

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మండలంలోని బూరుగడ్డ గ్రామంలో కొలువైన శ్రీ ఆది వరాహ లక్ష్మి నరసింహ వేణుగోపాల స్వామి దివ్య క్షేత్రము లో ప్రతి శుక్రవారం నిర్వహించే గోపూజ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉదయం 10 గంటలకు గోపూజ కార్యక్రమం భక్తుల సమక్షంలో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది.అనంతరం శ్రీ గోదా వేణుగోపాల భజన భక్త బృందం వారిచే వైభవంగా భజన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మెన్ యరగాని గురవయ్య, ధర్మకర్తలుగంధం అంజయ్య,తిపురిశెట్టి హరీష్,మేరీగా కవిత,వేముల నరసింహారావు,కోల కృష్ణ ప్రసాద్, పెనుబేల్లి హనుమంతరావు,ఆలయ అర్చకులు హరీష్ కుమారా చార్యులు ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణరావుమరియు కొత్త ప్రవీణ్ కుమార్ గుప్త రాంబాబు మణికంఠ సంజయ్ కుమార్ ప్రదీప్ వర్మ అనసూర్యమ్మ,లక్ష్మి,ప్రవళిక ప్రియాంక మరియు ఆలయ సిబ్బంద భక్తులు పాల్గొన్నారు.

# మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దు



## ఎస్సై క్రిష్ట పావని

కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రిల్ 25

మైనర్లకు వాహనాలు ఇవ్వద్దని వెలిగండ్ల ఎస్సై కృష్ణ పావని అన్నారు. శుక్రవారం వెలిగండ్లలో మైనర్లు నడుపుతున్న పలు వాహనాలు పట్టుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఇటీవల మైనర్లు వలన ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో ఈ స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై జిలాని భాషా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నాయీ బ్రాహ్మణులకు బాబు భరోసా

స్వర్ణసాగరం -శ్రీకాళహస్తి



క్షవర వృత్తిని ఆధారంగా చేసుకొని బ్రతుకు జీవనం సాగిస్తున్న నాయీ బ్రాహ్మణులకు చంద్రబాబు భరోసా కల్పిస్తున్నారని టీడీపీ నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్ అన్నారు. నాయీ బ్రాహ్మణులకు ఇచ్చిన హామీలను చంద్రబాబు నెరవేరుస్తున్నారనీ, అందులో భాగంగానే దేవాలయాల్లో పనిచేసే నాయీ బ్రాహ్మణులకు కనీస వేతనం రూ.20 వేల నుండి రూ.25 వేలకు పెంచుతూ నిన్నటి రోజు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని చంద్రశేఖర్ హర్షం వ్యక్తం చేశారు. డి.కృష్ణ మూర్తి, గంగనపల్లి రమేష్ బాబు, ఆవులపాటి యుగంధర్, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మాతా పరమేశ్వరి సన్నిధిలో మతంగ నందగిరిస్వామి..



### గంగవరంలో ఆధ్యాత్మిక శోభ..

**కోవూరు, స్వర్ణ సాగరం, ఏప్రిల్ 25:**

నెల్లూరు జిల్లాలోని కోవూరు మండలం, రామచంద్రాపురం గ్రామంలో కొలువై ఉన్న శ్రీ మాతా పరమేశ్వరి అమ్మవారి ఆలయం శుక్రవారం ఆధ్యాత్మిక శోభతో వెలిగిపోయింది. అన్నమయ్య జిల్లాలోని శ్రీ మాతంగ మహాపీఠాధిపతి మతంగా నందగిరిస్వామి ప్రత్యేకంగా విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు.ఆలయ ప్రాంగణంలో జరిగిన మహాపూజల్లో మతంగా నందగిరిస్వామి పాల్గొన్నారు. అమ్మవారికి విశేష పూజలు నిర్వహించి, భక్తులకు మాతా పరమేశ్వరి అమ్మవారి విశిష్టతను తెలియజేశారు. అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, కుంకుమ పూజలు శాస్త్రోక్తంగా జరిగాయి.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. తెదేపా నాయకులు రమేష్ మరియు స్థానిక భక్తులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అమ్మవారి దివ్యమైన అనుగ్రహంతో గంగవరం పులకించిపోయింది.

# ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ



**స్వర్ణసాగరం తవణంపల్లె ఏప్రిల్-25**

ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భముగా తవణం పల్లె పుర వీదులలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది ర్యాలీ నిర్వహించడమైనది. పై కార్యక్రమం లో మండల వైద్య అధికారులు డాక్టర్ టి. ఎస్. మోహన వేలు, డాక్టర్ టి. ప్రియాంక, డాక్టర్ పి. వినయ్ కుమార్, డాక్టర్ పి. కేశవ నారాయణ అద్యక్షతన దోమలు పుట్టకూడదు, దోమలు కుట్టకూడదు. దోమతేరలు వాడాలి, దోమలు కుట్టకుండా జాగ్రత్త పడాలి. ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే పాటించాలి. ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి. వేపాకు పొగ, దోమలకు సెగ. దోమకాటు ఆరోగ్యానికి చేటు. నిలువ నీళ్ల దోమలకు ఇళ్ళు. ఇంట్లో దోమల మోత మనకు జ్వరాలు వాత. మలేరియా, డెంగీ వ్యాధి అంతం మనపంతం. దోమచిన్నది ప్రమాదం పెద్దది అనే నినాదాలతో ప్రజలకు అవగాహన కల్పించడమైనది. పై కార్యక్రమం లో ఆరోగ్య కార్యకర్తలు, ఆరోగ్య పర్యవేక్షకులు, ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గున్నారు.

# కేసులు సామాన్యులకు మాత్రమే. చట్టం వీరికి మాత్రం చుట్టమే.!






**స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా ఏప్రిల్ / 25**

రాష్ట్ర వ్యాప్తంగా డీజేల నిర్వహణపై ఆంక్షలు ఉన్నాయి.కానీ...ఎక్కడా అవి అమలు కావడం లేవు. సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నడిబొడ్డున శుక్రవారం జరిగిన బార్ అసోసియేషన్ ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థి డీజే పెట్టి మరీ సంబరాలు జరుపుతుంటే అడ్డుకోవాల్సిన పోలీసులు చోద్యం చూడడం ఆశ్చర్యంగా ఉంది.సామాన్యుడి పెళ్లిలో డీజే పెట్టి డాన్సులు చేస్తుంటే పోలీసులు వారిపై కేసులు నమోదు చేసి డీజే యజమానిని బైండోవర్ చేసి మీడియా ద్వారా పబ్లిసిటీ చేస్తారు మరి న్యాయం తెలిసిన న్యాయవాదులే నడిరోడ్డుపై డీజే పెట్టి సంబరాలు చేస్తుంటే సామాన్యులకు ఓ న్యాయం న్యాయవాదులకు ఓ న్యాయమా అని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా పోలీసు యంత్రాంగం డీజే పెట్టిన వారిపై చర్యలు తీసుకుని డీజే ని సీజ్ చేసినప్పుడే చట్టం తన పని తాను చేస్తుందని ప్రజలకు నమ్మకం కలుగుతుంది.

# ఉగ్రవాదం - మత ఉన్మాదం నశించాలి

### కాశ్మీర్ ఉగ్రవాద కాల్పుల్లో మరణించిన వారికి నివాళులర్పిస్తూ రేణిగుంటలో కొవ్వొత్తుల ర్యాలీ

**రేణిగుంట స్వర్ణ సాగరం ఏప్రిల్ 25**

జమ్మూ కాశ్మీర్ లో ఉగ్రవాదుల కాల్పుల్లో మరణించిన భారతీయులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ వామపక్ష పార్టీలైన సిపిఎం, సిపిఐ పార్టీలు రేణిగుంట మొబైల్ షాప్ యూనియన్ యాజమాన్యం ప్రజా సంఘాలు కలిసి శుక్రవారం సాయంత్రం ఏడు గంటలకు రేణిగుంట అంబేద్కర్ విగ్రహం నుండి బస్టాండ్ వరకు కొవ్వొత్తుల పట్టుకొని శాంతియుత ర్యాలీ చేపట్టారు ఉగ్రవాదం నశించాలి మతోన్మాదం నశించాలి భారతీయుల ఐక్యత వర్ధిల్లాలి హిందూ ముస్లిం క్రైస్తవ ఐక్యత వర్ధిల్లాలి అంటూ రేణిగుంట పురవీధుల్లో నినాదాలు హెూరెత్తాయి. ఈ కార్యక్రమంలో రేణిగుంట గ్రామ సర్పంచి నగేష్, మొబైల్ షాప్ యూనియన్ నాయకులు అహ్మద్ భాష, గౌస్, రాము, జలీల్, ఆశ స్వచ్ఛంద సంస్థ జూలియన్ రాజు, సిపిఐ పార్టీ నాయకులు తులసి రాజన్, చలపతి, ఖాదర్ వల్లి, సిపిఎం పార్టీ ప్రాంతీయ కమిటీ కన్వీనర్ కొండ్రెడ్డి హరినాథ్, సీనియర్ నాయకులు వెంకట రమణ, ఐద్వా మండల కార్యదర్శి మరియు ఎంపీటీసీ సభ్యురాలు రాజేశ్వరి, రేణిగు ంట సిపిఎం పార్టీ కార్యదర్శి ఈశ్వరమ్మ, ముస్లిం మైనార్టీ ఆవాజ్ కార్యదర్శి దిలీప్ భాషా, ఏర్పేడు మండలం సిఐటియు కార్యదర్శి కరీముల్లా, రేణిగుంట సిఐటియు మండల అధ్యక్షు డు సెల్వరాజ్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రంగయ్య, రాంబాబు, అంగన్వాడి యూనియన్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యదర్శి ధనమ్మ, అంబికా, లక్ష్మీ నగర్ కాలనీ లారీ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షులు నారాయణ, ఏకలవ్య ఎరుకుల సంక్షేమ సంఘం మండల ఉపాధ్యక్షులు గాడ సిద్ధరామయ్య, తదితరులు పాల్గొన్నారు.




# నేడే అకౌంట్లలోకి రూ. 20 వేలు

### మత్స్యకార భరోసా నిధులు విడుదల చేయనున్న సీఎం చంద్రబాబు

### వాకాడు మండలంలో 1190 మందికి రూ. 2.38 కోట్ల లబ్ది

### సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపిన టిడిపి మండల అధ్యక్షుడు దువ్వూరు మధుసూదన్ రెడ్డి

**వాకాడు స్వర్ణసాగరం :**

సముద్రంలో చేపలు గుడ్లు పెట్టే సమయం కావడంతో సముద్రంలో మత్స్య సంపద సంఖ్యను పెంపొందించేందుకు ఏప్రిల్ 15 నుంచి జూన్ 14 వరకు సముద్రంలో చేపల వేట నిషేధం అమలవుతోంది. ఈ వేట విరామ సమయంలో మత్స్యకారులకు ఉపాధి పరంగా ఇబ్బందులు లేకుండా " మత్స్యకార భరోసా " నిధులను విడుదల చేసేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సిద్ధమైంది. నేడు సీఎం చంద్రబాబు నాయుడు శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల నియోజకవర్గంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. మత్స్యకారులకు చేపల వేట నిషేధ సమయంలో ఇచ్చే భృతిని సీఎం స్వయంగా వారికి అందజేయనున్నారు. ఈ సందర్భంగా వాకాడు టీడీపీ మండల అధ్యక్షులు దువ్వూరు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలలో భాగంగా మత్స్యకారులకు గత వైసిపి ప్రభుత్వం ఇస్తున్న పదివేల భృతిని రూ. 20 వేలకు పెంచుతామని చెప్పిన మేరకు హామీని అమలు పరుస్తున్నందుకు– వాకాడు మండలంలో 1190 మంది మత్స్యకారులకు రూ. 2.38 కోట్ల రూపాయలు లబ్ధి చేకూరితోందని. అలాగే చిల్లకూరు మండలంలో 821 మందికి గాను రూ. 1.64 కోట్లు, కోట మండలంలో 251 మందికి గాను రూ. 50.2 లక్షలు మొత్తం గూడూరు నియోజకవర్గంలో 2262 మంది మత్స్యకారులు మత్స్యకార భరోసా పథకం ద్వారా రూ. 4.52 కోట్లు లబ్ధి పొందనున్నారని తెలియజేశారు. 61 రోజుల వేట విరామ సమయంలో మత్స్యకారులు ఇబ్బ ందులు ఎదుర్కోకుండా వారి జీవనోపాధి కోసం గత ఎన్న డూ లేని విధంగా పెద్ద మొత్తంలో మత్స్యకారులకు భరోసా అందిస్తున్నందుకు గూడూరు నియోజకవర్గం తరపున ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడుకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.




# 60 ఏళ్ళ పూర్వం ఆనాటి జీవన శైలి పై ప్రత్యేక కధనం

**గూడూరు, ఏప్రిల్ 25,**

పళ్ళు తోముకోవడానికి వేప్పుల్లలను ఉపయోగించే వారు. వీటినే పందొం పుల్లలు అని కూడా అనే వారు.కొంతమంది కచ్చిక, (ఆవు పేడ పిడకలను కాల్చగా వచ్చిన పొడి), పళ్ళ పొడితో పళ్ళు తోముకునే వారు. తాటాకులు చిన్న చిన్న ముక్కలుగా చేసి పెట్టుకుని వాటిని నాలిక శుభ్రపరచు కోవడానికి ఉపయోగించేవారు.

మగ వాళ్ళు చాలా మంది నూతి దగ్గరే, నీళ్ళు చేదలతో తోడుకు పోసుకొనే వారు. ఆ చన్నీటి స్నానం చాలా హాయి నిచ్చేది. చలి కాలంలో మాత్రం వేడి నీళ్ళు ఉండేవి.ఉదయం నీళ్ళు కాచుకొనే%శీ%దుకు కర్రల పొయ్యి, లేదా పొట్టు పొయ్యి ఉండేది. పొట్టు పొయ్యిలో పొట్టు కూరడం చాలా చిత్ర మైన విషయం. రూ 3 కి ఒక పొట్టు బస్తా వచ్చేది. పొట్టు బస్తాలను ఎడ్ల బండి మీద పట్టుకొచ్చి ఇంటి దగ్గర అమ్మే వారు.కాఫీ డికాషన్ కి వేడి వేడి నీళ్లలో కాఫీ పొడి వేసి, కొంచం సేపు ఆగాక, పైన తేరిన నీటినే డికాషన్ గా ఉపయోగించే వారు. పాలు శేరు లెక్కన అమ్మే వారు.

బొగ్గుల కుంపటి మీద కాఫీ. కుంపటి విసరడానికి ఓ వెదురు విసినకర్ర. కొంతమంది వత్తుల స్టౌ, పంపు స్టౌ వాడేవారు కిరసనాయిలు అదే విధంగా గా బరువులను వీశ (1400 గ్రా), ఏబులం (అర వీశ), పదలం( పావు వీశ)గా తూచే వారు.ఇంట్లో దేవుడి పూజలు అవీ సామాన్యంగా ఉండేవి. మడి, తడీ మాత్రం పాటించే వారు బాగా. వంట అంతా ఇత్తడి గిన్నెల తోనే. అందరి ఇళ్లలోనూ రాచ్చిప్పలు ఉండేవి. ఈ రాచ్చిప్పల్లో పచ్చి పులుసు, ఉల్లిపాయల పులుసు, పప్పుపులుసు కాచే వారు. ఆ రుచి అమోఘంగా ఉండేది. అన్నిపచ్చడులూరుబ్బురోట్లోనే.అప్పుడు బియ్యంలో మట్టి బెడ్డలు, వడ్లు, ఎక్కువుగా ఉండటంతో వాటిని బియ్యం నుండి ఏరేసుకుని వండుకునేవారు. రోజూ మధ్యాహ్నం ఆడవాళ్ళు అందరూ కలసి బియ్యం చేటల్లో పోసుకుని, వడ్లూ బెడ్డలూ ఏరుకునేవారు. అదే వారికి ఇరుగింటి పొరుగింటి వాళ్లతో కాలక్షేపం, పిచ్చాపాటి.అదేవిధంగా అన్ని సామాన్లు అంటే, ఆవాలు, జీలకర్ర ఇలా%శీ%టివి కూడా బాగు చేసుకుని డబ్బాల్లో పోసుకొనేవారు.బియ్యం లో అక్కుళ్లు, ఆట్రగడ్డలు, వంకసన్నాలు, కిచిడి అనే రకాలు ఉండేవి. ఆక్కుళ్లు, ఆట్రగడ్డలు అంటే ముతక బియ్యం. వంక సన్నాలు, మధ్య రకం. కిచిడి బియ్యం అంటే సన్నబియ్యం. మసూరీ బియ్యం ఇంకా ఖరీదు.సీతారామాభ్యానమః అని యాయవారం బ్రాహ్మణుడు ఉదయమే అందరి ఇళ్ళకు వచ్చి తిథి వార నక్షత్రాలు చెప్పి వెంటనే వెళ్లి పోయేవారు. వెళ్లిపోయే లోపులో గృహస్థులు అందరూ గుప్పెడు బియ్యం వేసే వారు. ఒక వేళ, రాలేకపోతే, అయితే ఏదో తప్పు చేసినట్లుగా, అపరాధ భావనతో ఉండి, మర్నాడు ముందే రెడీగా ఉండి, రెండు గుప్పెళ్ళ వేసేవారు బియ్యం.రాత్రిపూట7, 8 గంటలకు మాదకవళం తల్లీ అంటూ వచ్చేవాళ్లకి ఆరాత్రి తినగా మిగిలిన అన్నం, కూరలు ఇచ్చేవాళ్ళు. చిన్న పిల్లలు పేచీ పెడుతుంటే మాదాకవళం బ్బాయికిచ్చేస్తానని భయపెట్టేవారు తల్లులు.టిఫిన్స్ ఉండేవి కావు. ఒక్క శనివారం మాత్రం మినపరొట్టి / ఎర్ర నూక ఉప్మా లాంటివి ఉండేవి.పిల్లలు అందరూ 3 పూటలు అన్నం తినే వారు. భోజనం ఎప్పుడూ వంటింట్లో నేల మీద పీట వేసుకునే. తినడం అయ్యేక తిన్న చోట నీళ్ళు జల్లి శుద్ధి చేసేవారు. ప్రతి రోజూ రాత్రి వంటిల్లు కడిగి ముగ్గు పెట్టడం అలవాటు.ఎప్పుడైనా చుట్టాలు వస్తే ఇంట్లో పిల్లలు వంటింట్లో పెద్దలు పడుకొనే వాళ్ళం బొంతలు వేసుకుని. చుట్టాలు లోపలిగదిలో పడుకునే వారు.డబుల్ బెడ్రూం, సింగిల్ బెడ్రూం అనే పదాలే తెలియవు. చాలా మటుకు 3 గదుల ఇళ్లే. కొంచం స్థితి మంతులు ఐతే 4 గదులులోనూ, ఇంకా పెద్ద పెద్ద ఇండ్లలో ఉండే వారు. గదులు కూడా చాలా పెద్దవి.3 వరుస గదుల ఇల్లు అద్దె నెలకి - 27 రూపాయలు. కరెంటు -1 బల్బు కి నెలకు 1 రూపాయి. అలాగ మొత్తం కరెంటుతో కలిపి నెలకి 30 అద్దె ఉండేది.వైద్యం కి డాక్టర్స్ చెయ్యి పట్టుకు చూసి, బిళ్ళలు, అరకు ఇచ్చే వారు. జ్వరం తగ్గే వరకూ లంఖణమే. తర్వాత బన్ను, జావ, ఆ తర్వాత రోజు చారు అన్నం తినమనే వారు. డాక్టర్ భుజం తట్టి తగ్గిపోతుందిలే అనేమాటకే సగం జ్వరం తగ్గిపోయేది. అదే ప్రభుత్వాసుపత్రికి పోతే రంగు రంగుల ఔషధాలిచ్చేవారు.ఇంకా, పిల్లల చదువుల మీద ఎక్కువ వత్తిడి ఉండేది కాదు. బాగా చదువుకోమని చెప్పే వారు. అంతే. ఊరికే చదివావా చదివావా అని ఏ తల్లిదండ్రులు పిల్లలని టెన్షన్ కి గురి చేసేవారుకాదు.పుస్తకాలు ఎప్పుడు, వేరే వాళ్ళు వాడినవే. పై తరగతి పాసైన వాళ్ళ దగ్గర సగం రేట్ కి టెక్స్ట్ బుక్స్ కొనే వారు. నోట్స్ అన్నీ తెల్ల కాగితాల పుస్తకాలే.



సింగిల్ రూల్లు, బ్రాడ్ రూళ్ళు, పెన్సిల్ తో కొట్టుకోవడమే. క్రితం ఏడు నోట్ బుక్స్ లో మిగిలిన తెల్ల కాగితాలు అన్నీ చింపి, ఒక కొత్త బుక్ లా కుట్టించుకుని నెక్స్ట్ ఇయర్ లో రఫ్ బుక్ గా వాడుకునే వారు.రాత్రి 9 గంటలకు రేడియోలో వచ్చే ఇంగ్లీష్ న్యూస్ వినే వారం. అర్థం అయినా కాకపోయినా, రాత్రి పెందలాడే, నిద్ర. వేసవి కాలం అయితే ఆరుబయట, మిగిలిన కాలాల్లో లోపల పక్కలమీద. ఉంటే ఫ్యాన్ ఉండేది లేకపోతే విసనకర్రే.ఇంకోటి ఏమిటంటే అప్పుడు సైకిల్ కి కూడా లైసెన్స్ ఉండేది. రెండు రూపాయలు పెట్టి, ఒక లైసెన్స్ రేకు బిళ్ళ కొనుక్కుని సైకిల్ కి బిగించేవారు.అదీ ఆరోజుల్లో జీవన శైలి.ఎవరికీ ఏ చీకూ చింతా ఉండేది కాదు. జీవితంలో ఏది ఎలా వస్తే అలాగే స్వీకరించే వారు. సంతోషంగా కాలం గడిపేసే వారు. ఆనందంగా భాద్యతలు నిర్వహించేవారు.అప్పట్లో ఎన్నో ఉమ్మడి కుటుంబాలుండేవి వారాలబ్బాయిలు వీథి దీపాల చదువులు%ూ% మనుషులంత ఒక్కటిగా ఉండే వాళ్ళు. ప్రజలంతా అమాయకంగా ఉండేవాళ్ళు.కక్షలూ కార్పణ్యాలు. కోప తాపాలు కుళ్ళూ కపటం. ఈర్ష్యా ద్వేషాలు వాళ్ళకుంది మాకులేదని ఏనాడూ అనుకునే వారే లేరు. అహంకారం ప్రతీకారం అనేవే తెలీదు అప్పటి జనాలకొెనక్కి తిరిగి చూచుకుంటే ఆ రోజులేబాగున్నాయనిపిస్తుంది. ఇప్పుడున్నన్ని సౌకర్యాలు, విలాసాలు లేకపోయినా, ప్రకృతికి దగ్గరగా, ఆరోగ్యంగా గడచిన రోజులు.ను మర్చిపోయారు అందరూ.



## స్విమ్మింగ్ పూల్‌లో చిల్ అవుతూ అందాలతో కిర్రెక్కిస్తున్న సుప్రీతా నాయుడు

# అల్లు అర్జున్- అట్లీ మూవీలో హీరోయిన్ ఫిక్స్.. భలే ఛాన్స్ కొట్టేసిందిగా..!

అల్లు అర్జున్ సినిమాలంటే జనాలలో ఎంత క్రేజ్ ఉందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. బన్నీ నటించిన పుష్ప2 చిత్రం బాక్సాఫీస్ దగ్గర భారీ హిట్ కొట్టింది. ఈ చిత్రం ఏకంగా రూ.1800కోట్లు వసూలు చేసింది. దాదాపు -బాహుబలి 2- రికార్డులను బ్రేక్ చేసింది. క్రియేటివ్ జీనియస్ సుకుమార్‌తో కలిసి సంచలనాలకి తెర లేపిన బన్నీ ఇప్పుడు మరో భారీ సినిమాతో రాబోతున్నారు. కోలీవుడ్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం సైన్స్ ఫిక్షన్‌గా, ఇండియాలో ఇప్పటి వరకు రాని జోనర్‌లో అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందుతుంది. మూవీకి సంబంధించిన పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఇటీవల ముంబై బాంద్రాలోని మోహబూబా స్టూడియోస్ లో అల్లు అర్జున్ లుక్ టెస్ట్, కాన్సెప్ట్ ఫొటో షూట్ జరిగినట్లు సమాచారం. బన్నీ పాత్ర కోసం డైరెక్టర్ అట్లీ డిఫరెంట్ లుక్స్ ట్రై చేస్తున్నట్టు తెలుస్తుంది. రగ్గడ్ నుంచి స్టైలిష్ వరకు ఇలా చాలా ట్రై చేసిన అట్లీ చిత్రంలో అల్లు అర్జున్ ని ఓ భిన్నమైన ఇమేజ్ తో పరిచయం చేయాలని అనుకుంటున్నారట అట్లీ. అంతా అనుకున్నట్లు జరిగితే జూన్ చివరి వరకు చిత్రీకరణ ప్రారంభం కానుందని తెలుస్తుంది. సినిమా తారాగణానికి సంబంధించిన విషయాలను త్వరలోనే వెల్లడించనున్నారు. సన్ పిక్చర్స్ భారీ బడ్జెట్ తో ఈ మూవీని నిర్మిస్తోంది. ఇందులో కథానాయికగా మృణాల్ ఠాకూర్‌ని పరిశీలిస్తున్నట్టు తెలుస్తుంది. ఇటీవల కథని మృణాల్‌కి చెప్పగా, ఆమె ఓకే చెప్పినట్టు సమాచారం. మృణాల్ బన్నీ పక్కన బాగుంటుందని, వారి జోడి చూడముచ్చటగా ఉంటుందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఇక ఈ చిత్రంలో మృణాల్‌తో పాటు దీపికా పదుకొణే, జాన్వీ కపూర్ కూడా నటించబోతున్నట్టు వార్తలు వస్తున్నాయి. వీటిపై అయితే క్లారిటీ రావలసి ఉంది. టైమ్ ట్రావెల్, సూపర్ హీరోలను తలపించేలా ఈ మూవీ ఉంటుందని తెలుస్తుంది. ఏది ఏమైన ఈ సినిమాతో బన్నీ హాలీవుడ్ రేంజ్‌కి కూడా చేరుకుంటాడని సమాచారం.



# నాని కోసం పాడిన అనిరుధ్.. ఫ్రీగానే!

నాని హీరోగా చేసిన లేటెస్ట్ మూవీ హిట్ 3 మే 1న పాన్ ఇండియా వైడ్ థియేటర్లలోకి రానుంది. ఇప్పటికే ముంబయి, కేరళ అంటూ నాని తెగ తిరిగేస్తున్నాడు. మరోవైపు ఇన్వెస్టిగేషన్ యాక్షన్ బ్యాక్ డ్రాప్ స్టోరీతో తీసిన ఈ సినిమా నుంచి ఇప్పుడో పాట రిలీజ్ చేశారు. దీన్ని అనిరుధ్ పాడటం విశేషం. హిట్ 3 మూవీ నుంచి ఇదివరకే ప్రేమ వెల్లువ, అభీ బార్ అర్జున్ సర్కార్ అనే పాటలు రిలీజయ్యాయి. ఇప్పుడు 'తను..' అంటే సాగే గీతాన్ని రిలీజ్ చేశారు. ఇందులో పోలీస్ స్టేషన్ లో ఉన్న నాని.. హీరోయిన్ కోసం పాడే సాంగ్ ఇదని అనిపిస్తుంది. దీన్ని మిక్కీ జే మేయర్ కంపోజ్ చేయగా.. ప్రముఖ సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్ పాడాడు. స్వతహాగా సినిమాలకు కంపోజ్ చేసే అనిరుధ్.. కోట్లకు కోట్లు రెమ్యునరేషన్ తీసుకుంటాడు. కానీ పాడటానికి మాత్రం రూపాయి కూడా తీసుకోడు. గతంలో అతడే ఈ విషయం చెప్పాడు. ఇప్పుడు కూడా నాని కోసమే అనిరుధ్ ఈ పాట పాడినట్లు అనిపిస్తుంది. గతంలో నాని 'జెర్సీ', 'గ్యాంగ్ లీడర్' చిత్రాలకు అనిరుధ్ మ్యూజిక్ డైరెక్టర్ గా పనిచేశాడు. నెక్ట్స్ రాబోయే 'ప్యారడైజ్' కూడా ఇతడే సంగీతమందించబోతున్నాడు. అలా వీళ్లిద్దరి మధ్య ఉన్న బాండింగ్ దృష్ట్యా హిట్ 3లో అనిరుధ్ పాట పాడినట్లున్నాడు.

